సుసమ
పిన్నీ, క్లిప్, పిడుగు, పౌడర్ లాయిలు వాడుచున్నారు సీసాందు మును శోధించుకొనండి.
అన్ని ముఖ్య పట్టణములలోను స్టాకిస్టులు కావలెను.
—వివరములకు:—
టేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్
విజయవాడ-2.
NAVIN

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 176

సోమవారం 28-9-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

తాగుచేవారి
పేరెంబు నిలాస బిలోరి యిండస్ట్రీస్ వారి
రోజ్‌బ్రాండ్
చికోరి
వుల్లప్పుడు వాడండి.
ఆంధ్రదేశపు లక్షలాది ప్రజల
మురుగన్ కంట్రాక్టర్స్
కరవాడం పోస్టు, విజయవాడ-1.

గుంతకల్లులో ధాన్యందుకాణాలపైగుంపులదాడి: పోలీసుకాల్పులు

ముగ్గురు కార్మికుల మరణం: మరో నలుగురికి గాయాలు

జొన్నలు అమ్మాలని వర్తకులను నిర్బంధిస్తూ 500 మంది ఆగడానికి దిగిన ఫలితం

పరిశీలనకు ఐ. జి. రాక: పట్నంలో పరిస్థితి అదుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 27 :

గుంతకల్లు పట్టణం (అనంతపురం జిల్లా) లో ఆహార ధాన్యాల వర్తకులమీద దౌర్జన్యానికి దిగిన కార్మికులగుంపుపై నిన్నరాత్రి పోలీసులు కాల్పులు జరపగా ముగ్గురు కార్మికులు మరణించారనీ, మరో నలుగురు గాయపడ్డారనీ ఇవాళ అధికారరీత్యా ఇక్కడికి వార్త అందింది.

పోలీసుకాల్పులు మొత్తం రెండుచోట్ల జరిగాయి. ఒక చోట ఒక కార్మికుడూ, మరోచోట ఇద్దరు మరణించారు.

గుంతకల్లు శివార్లలో నివశిస్తున్న సుమారు 500 మంది కార్మికులు నిన్నసాయంకాలం పట్నంలోకి వచ్చి ఆహారధాన్యాల వర్తకులను జొన్నలు అమ్మవలసిందిగా ఆడిగారని, ఇవాళ కాదు రేపుకండిఅనివర్తకులు చెప్పగా కార్మికులు ఆగ్రహించి వర్తకులపై రాళ్లురువ్వడం ప్రారంభించారనితెలిసింది. ఇంతలో పోలీసులు కల్పించుకుని లాఠీ ప్రయోగించి గుంపును చెదరకొట్టడానికి ప్రయత్నించారట. కాని లాఠీ ప్రయోగంవల్ల లాభంలేకపోగా పోలీసులు కాళీ తూటాలు కాల్చారట. అప్పటికీ గుంపు చెదరిపోనందున పోలీసులు తుపాకి కాల్పులు జరపవలసి వచ్చిందట.

ఈ కాల్పులు రాత్రి 9 గం. 9.15 నుంచి వేళ రెండుచోట్ల జరిగాయని ఒకచోట ఒక కార్మికుడు మరోచోట ఇద్దరు కార్మికులు మరణించారని మొత్తం నలుగురు గాయపడ్డారని తెలిసింది.

ఇక్కడి పోలీస్ ప్రధాన కార్యాలయంవారు ఈ సంఘటనపై వివరాల కోసం ఎదురుచూస్తున్నారు.

ఈలోగా పట్నంలో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఇన్‌స్పెక్టరు జనరల్ అక్కడికి వెళ్లారని తెలిసింది.

దుకాణాలపై కార్మికులు దాడిచేసేట్లున్నారని నిన్న మధ్యాహ్నంనుంచే అనుమానం తగిలిందట. ఈ ఘటనకు పూర్వం కార్మికగుంపు జాఫీహోటళ్ళపై పడి నానాలగచేశారట. కార్మికుల ధోరణి గమనించి, వర్తకులు అంతకితమే తలా కాస్త విరాళాలుగా తీసుకుని పట్టంభరిస్తూ లాభంలేకుండా ధాన్యంఅమ్మాలని నిశ్చయించుకున్నారని, ఈలోగా వే కార్మికులు తొందరపడి దౌర్జన్యానికి దిగారని తెలిసింది. ఇప్పుడు పట్టంలో నిమిత్తంలేకుండా ధరతగ్గించి ధాన్యాలు అమ్మాలని అనుకొంటున్నారట. పోలీసు కాల్పులు మొదటి ఆట సినిమా అయిపోయే సమయంలో జరిగాయని రెండవ ఆట సినిమా ఆపివేశారని తెలిసింది.

బళ్ళారి అంగళ్ళ లూటీ: 160 మంది అరెస్టు

బళ్ళారి, సెప్టెంబరు 26 : నిన్నయిక్కడ ధాన్యపు దుకాణాలను లూటీచేసిన సందర్భంలో పోలీసులు యింతవరకు 160 మందిని అరెస్టుచేశారు.

దుష్టశక్తులను యింకా చుట్టుముడుతున్నట్లు పోలీసులు తెలియజేశారు.

ఇదిలాఉండగా పరిస్థితిని పరిశీలించేందుకు నాను మైసూర్ అంతరంగికశాఖ మంత్రి శ్రీ ఆర్. ఎస్. పాటిల్ యింత్రం యిక్కడికి వచ్చారు. శ్రీ పాటిల్, వర్తకులను కలుసుకొని విషయాలను తెలుసుకుంటారు.

గతరాత్రి అల్లరిమూకపై కాల్పులు జరిగి తరువాత బళ్ళారిపట్నం నేడు ప్రశాంతంగా ఉన్నట్లు బెంగుళూరుకు అందిన అధికారవార్తనుబట్టి తెలియవచ్చింది. రాత్రిక 9 గంటల చాయల బళ్ళారిలో రెడ్డివీధిలో ఒక ఊరేగింపు బయలుదేరింది. చెలరేగవలసినదిగా పోలీసులు ఎంతచెప్పినా ఊరేగింపులోని వారు చెవిని పెట్టలేదు. దీనికితోడుగా వీరు, ధాన్యపు దుకాణాలు, గిడ్డంగులమీదికి బలవంతంగా పోగిపోయారు. పరిస్థితి అదుపుదాటి సాయంత్రానికి పోలీసును రెండువరుసలు కాల్పులు జరిపారు.

ఈ కాల్పుల్లో యిద్దరు గాయపడగా వీరిలో ఒకరు ఆస్పత్రిలో మరణించారు.

మొత్తం ఆయిదు ధాన్యపు దుకాణాలు లూటీ చేయబడ్డట్లు తేలింది. మరణించిన వ్యక్తి, ఒక వస్త్రబస్తాను తీసుకొనిపోతూ ఉండగా కాల్పులకు గురి అయినాడు. ముఖ్యంగా బియ్యము, పప్పులు, ఎండు కొబ్బరి, బెల్లము లూటీ చేయబడ్డాయి.

గతరాత్రి విధింపబడిన కర్ఫ్యూ మరునటి ఉదయం ఎత్తివేయబడ్డది. అని యీవార్తలు పేర్కొన్నాయి.

కొల్హాపూర్‌లో లూటీలు; 325 మంది అరెస్టు

కొల్హాపూర్, సెప్టెం 27: ఇక్కడికి సుమారు 20 మైళ్ళదూరంలోఉన్న ఇచల్‌కరంజి అనే చోట ఒక ఆహార ధాన్యాల గిడ్డంగి లూటీచేయబడిన సందర్భంలో 325 మంది అరెస్టయినారు. ఆక్రమణలోజరిగిన పెద్ద గుంపు సంఘటనలో గుమిగూడి, ధాన్యపు వర్తకులచేత జొన్నలను తక్కువ ధరలకుఅమ్మించవలసిందిగా కోరారు.

ఈ సందర్భంలో గుంపు పోలీసులమీద రాళ్ళు విసరగా ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు కొందరు పోలీసులు గాయపడ్డారు.

ఈ సంఘటనను ఫిరన్కరించుకొని పట్నంలో 144 వ సెక్షన్‌క్రింద మరోవారంరోజుల పాటు నిషేధపు ఉత్తరువు అమలు జరుపబడ్డది.

యు.పి. ఆహారధాన్యాల గిడ్డంగులపై దాడులు 23 మంది వర్తకుల అరెస్టు

లక్నో, సెప్టెం 27: జమకూరని ఆహార ధాన్యాలను వెలికి తీయటానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్రమంతటా దాడులు జరుపబడినాయి. కొండజిల్లాలు మినహా మిగతా అన్నిచోట్లా జిల్లా అధికారులు ఈ దాడులు జరిపారు.

లక్నో, పరుగుప్రాంతాలలో 34 స్థలాలను సోదాచేసి సుమారు 15,000 మణుగుల గోధుమలను స్వాధీనం చేసుకున్నారు.

కాన్పూరులో 1000 సంచులకుపైగా ఆహార ధాన్యాలను స్వాధీనం చేసుకున్నట్టు అక్కడనుండి వార్తవచ్చింది. అందులో దాదాపు సగం సరుకు గోధుమలు. ఈ సందర్భంలో భారత రక్షణ నిబంధనల ననుసరించి పరపై ముగ్గురు ప్రముఖ ధాన్యపు వర్తకులను అరెస్టు చేశారు.

11 మంది మేజస్ట్రేటుల సారథ్యంలో దాడిబృందాలు లక్నో పట్టణంలోని తొమ్మిది ప్రాంతాలలో దాదాపు 150 గిడ్డంగులను, గ్రామీణ ప్రాంతాలలో 42 గిడ్డంగులను సోదా చేశాయి.

ప్రభుత్వ నిర్ణయం ఫలితంగా జిల్లా అధికారులు ఈ దాడులు జరిపారని అధికార ప్రతినిధి ఒకరు తెల్పారు. ఖరీఫ్‌పంట త్వరలో బజారులోకి రానున్నందున దాడులు జరపటానికిదే అదను అని అయన అన్నారు.

కేరళ గవర్నర్ సలహాదారు

త్రివేంద్రం, సెప్టెంబరు 27 : కేరళ గవర్నర్‌కు సలహాదారుగా నియమింపబడిన శ్రీ ఆర్. ప్రసాద్ ఇవాళ ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చారు. రేపు పదవీస్వీకారం చేస్తారు.

రాష్ట్రపతి ఆగమనం

ఢిల్లీలో ఉపరాష్ట్రపతి ప్రధాని స్వాగతం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27: సోవియట్ యూనియన్, పర్షియా దేశాలలో రెండువారాల పాటు అధికారపర్యటనలో పర్యటించి, రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్ ఈ ఉదయం రాజధానికి తిరిగివచ్చారు.

ఉపరాష్ట్రపతి డా. జాకీర్‌హుస్సేన్, ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, లోకసభ సభాపతి శ్రీ హుకుంసింగ్, కాబినెట్ మంత్రులు, పార్లమెంటు సభ్యులు, సేనాధిపతులు, దౌత్య ప్రతినిధులు, అధికారులు, ఆయనకు ప్రేమ పూర్వకమైన స్వాగతం ఇచ్చారు.

పర్యటన విజయవంతంగా ముగించుకువచ్చినందుకు ఒక విలేఖరి తమను అభినందించగా రాష్ట్రపతి ఇలా అన్నారు: "పర్యటన బాగానే కొనసాగింది."

పర్యటన విశేషాలు తెల్పుతూ ఆయన ఇంకా ఇలా చెప్పారు: "రెండు దేశాలలోనూ మాకు మంచి స్వాగతం లభించింది. వారు విభిన్న వ్యవస్థలకు చెందినవారైనప్పటికీ, గొప్ప ప్రగతి సాధిస్తున్నారు. వారిలో దేశభక్తి తొణికిస లాడుతోంది. నూతన నివాసాలు, పాఠశాలలు, చికిత్సాలయాలు నిర్మించుకోవాలని వారు ఆదుర్దాపడుతున్నారు. మనంకూడా అ పని చెయ్యాలి."

భారత్ జోర్డాన్‌ల నూతన వ్యాపార ఒడంబడిక

అమ్మాన్, సెప్టెంబర్ 27 : భారత్-జోర్డాన్‌లు ఒక కొత్త వ్యాపార ఒడంబడిక కుదుర్చుకోటానికి ఆలోచిస్తున్నట్లు యిక్కడి భారత రాయబారి శ్రీ షోప్రా అండర్సన్ తెలియజేశారు.

ఈ ఉభయదేశాలమధ్య వ్యాపారాన్ని పెంపొందించే విషయమై భారత రాయబారి, జోర్డాన్ అధికారులు తోయింతకు ముందు సంప్రదింపులు జరిపివున్నారు.



మరొక ఆయుధ కర్మాగారం

నిర్మాణానికి అమెరికా సంసిద్ధత

ఇదివరకు వాషింగ్టన్ సహాయంతో నిర్మించబడిన వారన్‌గోన్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27 :

పాశ్చాత్యరాజ్యాలూ, సోవియట్ రష్యా భారత్‌కు చెయ్యగల సైనికసహాయం గురించి రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రకటనలు చేసినమీదట రక్షణసామగ్రి ఉత్పత్తిని క్రమపద్ధతిలో మెరుగుపరచడానికి శీఘ్రచర్యలు తీసుకొనబడుతున్నవి.

ఈ సందర్భంలో అమెరికా మరో ఆయుధ కర్మాగారం నిర్మించిపెట్టడానికిసంసిద్ధతనుచూపినట్లుతెలిసింది.

వారంగోన్‌లోని ఆయుధ కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభమైనట్లు తెలియవచ్చింది. కలకత్తా సమీపాన బషేపోర్‌లోకల రైఫిల్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ద్విగుణీకృతం చెయ్యబడింది.

ఇంకొక ఆయుధకర్మాగారం ప్రారంభించడానికి సామాగ్రి సమకూర్చేందుకు కూడా అమెరికాప్రభుత్వం తన సంసిద్ధతను తెలియజేసిందికాని ప్రభుత్వశాఖలలోని విలంబన అవరోధాలు కలిగిస్తున్నవి.

అమెరికా సహాయంతో ఏర్పడిన ఆయుధ కర్మాగారం భారతసైన్యానికి వస్తుతం అవసరమైన ఆటోమాటిక్, సెమి ఆటోమాటిక్ ఆయుధాలను చాలావరకు సమకూర్చగలదు.

హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, కాన్పూర్, బెంగుళూరు విమాన ఫ్యాక్టరీలలో ద్వంద్వకార్యాలను నివారించి ఒక విధమైన ఉత్తమ సమన్వయం సాధిస్తుంది.

పోతే పరిశోధనకార్యక్రమాలను సమన్వయపరచేందుకు, ఇంజను, విమానరూపములలో కొత్తవి కనిపెట్టేందుకు రక్షణశాఖ సాంకేతికాభివృద్ధి పరిశోధనవిభాగాన్ని పటిష్టపరచేయ్యనున్నట్లు తెలుస్తున్నది.

హెచ్.ఎఫ్ - 24 విమానం ఇంజను గురించి వాదోపవాదాలు యింకా సాగుతున్నవి. హిందూస్తాన్ ఫైటర్ విమానానికి వనికివచ్చేటట్లుగా రోల్స్‌రాయిస్ ఇంజన్‌లో మార్పులు చెయ్యవలసి వున్నది. ఇంజన్ ఉత్పత్తి వ్యయం చాలా హెచ్చుగా వున్నందువల్ల పరిస్థితి మరింత క్లిష్టంగా పరిణమించింది. రోల్స్‌రాయిస్ ఇంజన్‌లను తయారుచెయ్యడానికి 30, 40 లక్షలపౌనుల వ్యయం కాగలదని అంచనా వేశారు. నిర్మాణానికి రెండు సంవత్సరాలు పట్టుతుంది. ఈ రెండు కారణాలవల్ల బ్రిటన్ ప్రతిపాదనను త్రోసిపుచ్చవచ్చునని ప్రవీణులు అంటున్నారు.

పై ఇంజన్‌లతో విమానాలను నిటారుగా బయలుదేరనివ్వడం సాధ్యమని పశ్చిమ జర్మనీవారు అంటున్నారు. అయినా ఖర్చు చాలా హెచ్చుఅని న్యూఢిల్లీ భావిస్తున్నది.

ఈ పరిస్థితులలో సంయుక్త అరబ్ రిపబ్లిక్‌వారి హెచ్-30—ఇంజనుకే ఎక్కువ ప్రాముఖ్యం వున్నట్లు తోస్తున్నది.

జర్మనులు ఆ ఇంజను నమూనా తయారు చేశారు. అసలుయంత్రం తయారీని దాదాపు రెండు సంవత్సరాలు పట్టవచ్చు. అది మన కెంతవరకు ఉపయోగమో ప్రస్తుతం కైరోలో వున్న ప్రవీణులు నిర్ణయించవలసివుంటుంది.

1½ మణుగుల టెలిగ్రాఫ్ తీగ స్వాధీనం

తెనాలి పోలీస్ ఉద్యోగులచే ఇద్దరు లైన్‌మెన్ అరెస్టు

తెనాలి, సెప్టెం 27: తెనాలి టౌన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. వెంకటరావు, సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. గోపాలరావు సహాయంతో భీమవరం తాలూకా సిలిపేటబ్రద్దు యిద్దరు టెలిగ్రాఫ్ లైన్‌మెన్‌ను అరెస్టుచేసి, 1½ మణుగులు రాగి టెలిగ్రాఫ్ తీగను వారివద్దనుంచి స్వాధీనం చేసుకున్నారు. వారు దానిని అమ్మటానికి యత్నిస్తున్నట్లు ఆరోపణ చేయబడ్డది.

చైనా-బర్మా సంబంధాలు క్షీణించిపోతున్న సూచన

పదేపదే పెకింగ్ ఆహ్వానాలకు నేవిన్ తిరస్కృతి

హాంకాంగ్, సెప్టెంబర్ 27 : చైనా-బర్మాదేశాలమధ్య సంబంధాలు క్రితం జులైనుంచి క్రమేపీ దిగవాసిల్లుతూ, ఇప్పుడు చాలా క్లిష్టదశలో పడ్డాయని ఇక్కడికి అందుతున్న వార్తలనుబట్టి తెలుస్తోంది.

జులైలో చౌ ఎన్ లై వ్యవధి ఇవ్వకుండా హఠాత్తుగా రంగూన్ రావడంవల్ల కలిగిన ఫలితమేమిటో ఇప్పుడు తెలుస్తోంది. ముందుగా వర్తమానంలేకుండా తమను ఇరుకునపెడుతూ చౌ ఎన్ లై రంగూన్ రావడం తమను అవమానపరచినట్లుగా బర్మా అధికారులు భావిస్తున్నారు.

చౌ ఎన్ లై రంగూన్ వచ్చేరోజున ఉదయం 5—30 గంటలకు రంగూన్‌లోని చైనా వాణిజ్య సలహాదారు విదేశాంగశాఖ కార్యాలయానికివచ్చి ఉదయం 10—30 కు చౌ ఎన్ లై వస్తున్నట్లు చెప్పారట. ప్రభుత్వాధికారులను, అతిథి మర్యాద ఉద్యోగులను నిద్రలేపి ఆదరాబాదరా చౌ ఎన్ లైకు స్వాగతం సన్నాహాలు చేయాల్సి వచ్చిందట. అప్పటికే రంగూన్‌లోని సైనికశాలలో చాలామందిని ఇతరత్రా పనులకు వినియోగించడంలేదు. విమానాశ్రయంనుంచి రాజధానివరకూ దారి పొడవునా కావలి పెట్టేందుకు అప్పటికప్పుడు ఏడో కొందరు సైనికులను, పోలీసులను పాడ విడిగా నియమించారట.

ఇంతేకాదు బర్మా అధినేత నెవిన్‌కూడా వ్యవధి లేనందున ముందుగా విమానాశ్రయానికి వెళ్ళలేకపోయారట. దీనికితోడు ఆ సమయం జనరల్ నెవిన్ సైనికపతకాలు ఎక్కడున్నాయో నౌకరుకు కన్పించక పోవటంవల్ల పతకాలు పెట్టుకోకుండానే నెవిన్ విమానాశ్రయానికి వెళ్లడంవల్ల, పతకాలు లేని సైనికదుస్తులతోనే చైనాప్రధానితో కలసి ఫోటో తీయించుకోవలసి వచ్చిందట.

ఇది జరిగినతరువాత, చైనా రాయబారి ఎన్నోసార్లు జనరల్ నెవిన్‌ను కలుసుకోవాలని ప్రయత్నించారు. కాని నెవిన్ అవకాశ మివ్వలేదని తెలిసింది. జులైలో యీ రకమైన యాత్ర, బర్మా చైనా సఖ్యత వృద్ధికాకుండా చేసిందని, అప్పటి సోవియట్ ఉపప్రధాని రాకకూడా ఇందుకు బాగా తోడ్పడిందని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

పెంగ్ రావలసిందిగా ఎన్నిసార్లు చైనా నాయకులు ఆహ్వానం పంపినా జనరల్ నెవిన్ తిరస్కరించడంకూడా ఇందుకు నిదర్శనంగా చూపుతున్నారు.

ధాన్యందరలుతగ్గాలంటే దళారీలు తగ్గాలి

టోకు వర్తకుల ప్రవర్తనపట్ల చిల్లర వర్తకుల విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26 : ఆహార ధాన్యాల ధరలను తగ్గించుటకు దళారీలను తగ్గించడము లేదా ప్రభుత్వస్థాయిలో బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడము మార్గమని ఆంధ్రప్రదేశ్ చిల్లర ధాన్యం వర్తకులు, కిరణావర్తకుల సంఘం ఆంధ్రప్రదేశ్ వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ సిర్నాం సత్యనారాయణగుప్తా సూచించారు. సామ్యవాద సరళి సమాజము స్థాపించాలంటే సాధ్యమైనంతవరకు మధ్యవుండే దళారీలను తొలగించడము అవసరమని ఆయనఅన్నారు.

రేపు శ్రీ యం. ఎ. రషీద్ అధ్యక్షతను వకాశము హోల్లో చిల్లరవర్తకులసమావేశము జరుగనున్న తరుణములో పత్రికా ప్రతినిధుల సమావేశములో శ్రీ సత్యనారాయణగుప్తా ఇలా చెప్పారు: "పంటసరాల్లో 2 వేల సైచిలుకు చిల్లరవర్తకులువున్నారు. పంచదారవిషయంలో బ్లాక్‌మార్కెట్ నిర్మూలనకు కలెక్టరు ఆహార మంత్రి ప్రేరణతో ఏర్పడిన ఈ సంఘం కృషి చేసింది. ప్రభుత్వము పౌరసరఫరాశాఖ ఎన్నికచేసిన 800 దుకాణాలకు గోధుమలు సప్లయిచేస్తున్నారు. సరుకు మాయుమాయన్నందున బ్లాక్‌మార్కెట్‌లో అవి కష్టమీద కొనుక్కోవలసివస్తున్నది. ఈ విషయాన్ని పౌరసరఫరాల కమిషనర్ దృష్టికి తీసుకొనిరాబడింది. దానిమీద గోధుమలను చిల్లరదుకాణాలు, చౌకదుకాణాలద్వారా పంపిణీఏర్పాట్లు జరిగాయి. వాడకముదార్లకు సౌకర్యము ఏర్పడింది.

ఆ తరువాత ముతకబియ్యంకొరతవచ్చింది. అప్పుడు జాయంటు కలెక్టరుగావున్న శ్రీ అంజన్ అలీఖాన్ సమాఖ్య సహకారమును కోరారు. సమాఖ్య చిల్లరవర్తకులపేర్లను సూచించి ప్రభుత్వము కాతాను దిగుమతిచేసిన బియ్యం విక్రయానికి ఏర్పాటు చేసింది. ఈయనవిజయవాడకు బదిలీ అయినతరువాత (వస్తుతవు జాయింటు కలెక్టరు, పౌరసరఫరాశాఖ మధ్య అభిప్రాయ భేదాలు వచ్చాయి. వర్తకులు కలెక్టరు కమిటీలో ప్రవేశించి మరికొన్ని చౌకదుకాణాలను సిఫార్సుచేయడం ప్రారంభించారు. ఇంతలో నున్న బియ్యానికి ధరలు పెరగడము ప్రారంభమైంది. ఇందుకు ఉస్మాన్‌గంజ్ టోకు వర్తకులే ప్రధాన కారణము. వారు హెచ్చు ధరకు జిల్లాల్లో కొన్ని విల్వచేసివున్నారు. అలదువలన కంట్రోలు ధరకు చిల్లర వర్తకులకు బియ్యం లభ్యంగాకుండా పోయాయి. వాడకముదార్లకు ఇబ్బంది ఏర్పడింది.

సాధారణముగా చిల్లర వర్తకునికంటే టోకు వర్తకునికి లాభము మార్జిన్ తక్కువ. వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి టోకు వర్తకులతో సంప్రదించి లాభము మార్జిన్‌ను ఉభయులకు సమానముగా నిర్ణయించారు. టోకు వర్తకులు సరుకును వాగనులలో తెప్పించి బస్తాల లెక్కన చిల్లర వర్తకులకు పరఫరా చేస్తారు. ధరలేదేవమైనావుంటే అది టోకు వర్తకులకే లభిస్తుంది. అదాయం తక్కువ చూపించే నిమిత్తము తక్కువ ధరలకు ఇన్వాయిస్ ఇచ్చి లేదాను వేరే తీసుకుంటున్నారు. ఇల్లాంటి సందర్భాలను మంత్రికి తెలిసినా టోకు వర్తకులపై ఎల్లాంటిచర్య తీసుకోవడము జరుగలేదు. నిన్నటియం అలభ్యమైనందున ప్రభుత్వము కోస్తా జిల్లాలనుండి నున్న బియ్యాన్ని తెప్పించి పంపిణీ చేయవలసిందిగా టోకు వర్తకులను కోరింది. ఈ బాధ్యతను చిల్లర వర్తకులకు అప్పగించి వుండవలసింది. వాడకముదార్లకు బియ్యం విక్రయించవలసిన భాధ్యత చిల్లర వర్తకులది టోకు వర్తకులు వచ్చి చిల్లర వర్తకులనోట మన్ను కొట్టుతున్నారు, టోకువర్తకులకు గుర్తు సౌజన్యము ఇవ్వడము సామ్యవాద సూత్రాలకు విరుద్ధము: ఆహారమంత్రి అనుసరించిన ఈ విధానము వల్ల ధనవంతులు మరింత ధనవంతులు పేదవారు మరింత పేదవారు అవుతున్నారు. వాడకముదార్లు హెచ్చుధర చెల్లించవలసి వస్తున్నది. టోకు వర్తకులను లొంగదీస్తే వారు అనుభవిస్తున్న లాభాలను పుత్పత్తిదార్లు, చిల్లర వర్తకులు, వాడకముదార్లు అనుభవించవచ్చు."

గుర్తన్యాపారనుద్వారాబ్రేకులభాలుచాలక 5 వేలబస్తాం బియ్యం దిగుమతులకి పర్మిట్ సంపాదించారు. టోకువర్తకులులేకుండా బియ్యాన్ని అమ్మవలసిందని మాట్లాడారు. ఆ మాటను వకాశము శ్రీ కె. సీతారామ్య గుప్త ఇంట్లో జరిగిన సమావేశానికి రెండుసార్లు వెళ్ళాము. ఏకగ్రీవముగా కొన్ని నిర్ణయాలకు వచ్చాము.

పులిని మింగిన కొండచిలువ

వారాసియో నీ, మధ్యప్రదేశ్, సెప్టెంబరు 27: శనివారంనాడు బింసేన్ గ్రామం శివార్లలో ఒక కొండచిలువ ఒక పెద్దపులిని మింగివేసినట్లు తెలిసింది.

ఐస్సులోపెట్టున్న అనేక మంది వ్యక్తులు ఈ రెండిటికి జరిగిన పోరాటాన్ని ప్రత్యక్షంగా చూశారట. పులి కొండచిలువ పట్టునుండి తప్పించుకోవటానికి గాండించిందని, దుమికిందని, కాని కొండచిలువ తనతోరతోపులిని కదలకుండా చుట్టివేసిందని తెలుస్తున్నది.

పులి సుమారు 12 గంటల సేపు కొండచిలువతో పోరాడింది. కాని చావు తప్పించుకొన లేకపోయింది. కొండచిలువ దానిని మ్రింగివేసింది.

యు.పి; పంజాబ్‌ల్లో అతివృష్టి: ఇళ్లుకూలి 7 గురి దుర్మరణం

ఢిల్లీతో టెలిఫోన్, టెలిగ్రాఫ్ వార్తా సంబంధాలు విచ్ఛిన్నం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27 : ఉత్తరప్రదేశ్, పంజాబ్‌రాష్ట్రాలలో విపరీతంగా వర్షాలు కురియడంవేత అనేకచోట్ల ఇళ్ళు కూలిపోయాయి. అలిఘర్, పారన్‌పూర్‌లలో ఇళ్ళు కూలి 7 గురు మరణించారు. ఇందులో 5 గురు అలిఘర్ సమీపానగల ధోర్రాగ్రామములో ఇళ్ళు కూలడంవల్ల మరణించారు.

ఉత్తరప్రదేశ్‌లో బజ్నోర్, ఆగ్రాలలోనూ, పంజాబ్‌లోని రూపార్‌లోను ఇళ్లు కూలిపోయినట్లు తెలిసింది. చాలాచోట్ల ఈ వర్షంవల్ల ధైనందిన కార్యక్రమాలకు అంతరాయం వాటిల్లింది.

పంజాబ్‌లోని అంబాలా, చండీగఢ్‌కార్నాల్, యమునానగర్‌లలో పల్లపుప్రాంతాలు జలమయమైనాయి. అనేకచోట్ల గ్రాండ్ ట్రంక్‌రోడ్డు నీళ్ళలో మునిగిపోవడంతో రాకపోకలు ఆగిపోయాయి. కార్నాల్, రూపార్, యమునానగర్ ప్రాంతాలలో వరి, మొక్కజొన్న పంటలకు కూరగాయలతోటలకు నష్టం సంభవించింది.

డెహ్రాడూన్, ముస్సూరి, డూన్‌లోయ ప్రాంతాలలో కడచిన 48 గంటలకు తెరపి లేకుండా వానపడుతుంది. ఢిల్లీకి ఇతరనగరాలతో టెలిఫోన్ టెలిగ్రాఫ్ వార్తాసంబంధాలు తెగిపోయాయి.

టెహ్రిహిల్స్‌వాల్, ఉత్తరకాశి సరిహద్దు జిల్లాలలోకూడా వర్షం కురుస్తున్నట్లు ఖరీఫ్‌పంటలు పాడైనట్లు తెలిసింది.

నిన్న ఆగ్రాలో వర్షానితోడు తుఫాన్‌గాలి కూడా ప్రారంభమవడంతో పౌరదేవీతానికి ఆటంకమే ఏర్పడింది. వీధులన్నీ జలమయమైనాయి. అనేక ఇళ్ళు ధ్వంసమైనాయి. 14 దుక్కలవాన కురిసింది. బజ్న, జొన్న, మొక్కజొన్న పంటలు పాడైనాయి.

అలిఘర్ నగరంలో అనేకప్రాంతాలు మోకాలి లోతునీళ్లలో మునిగి ఉన్నాయి. కడచిన 24 గంటలలోనూ అక్కడ 24 దుక్కలవానకురిసింది.

కెనెడీహత్యలో కుట్ర లేదు

ఆస్వాల్డ్ ఒక్కడుచేసిన చర్యేనని నివేదిక

వాషింగ్టన్, సెప్టెంబర్ 27 : కెనెడీ హత్యపై అమెరికా ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎర్ల్ వారెన్ అధ్యక్షతను కల కమిషన్ సదివేలు సమగ్రదర్యాప్తు జరిపి తయారుచేసిన నివేదిక నేటిరాత్రి వెల్లడి అయినది.

లీహార్వీ ఆస్వాల్డ్ ఎవరి సమేయం లేకుండా, ఎవరి కుట్రలవల్లకాక తనకు తానై కెనెడీని హత్యగావించినట్లు ఆ నివేదిక వెల్లడి చెయ్యగలదని తెలుస్తున్నది.

లీ ఆస్వాల్డ్ ఏ ఉద్దేశంతో కెనెడీని హత్య చేసిందీ నివేదికలో వెల్లడించలేదు. అయితే ఈ హత్యకు కారణభూతమైన అతనిలో ఈ దుష్కృత్యాన్ని ప్రేరేపించిన కొన్ని పరిస్థితులను పేర్కొన్నారు. అందులో ఒకటి అమెరికా సమాజంపట్ల ఆయనకుకల ద్వేషం.

వారెన్‌కమిషన్ కెనెడి సతిమణి జాక్వెలైన్ కెనెడీని, ఆస్వాల్డ్ భార్య మెరైన్‌ను, ఆస్వాల్డ్‌ను హత్యచేసిన జాన్‌రూబీని రహస్యంగా కలుసుకొని సమాచారం సేకరించారు.

కెనెడీహత్యలో కమ్యూనిస్టులకు పాత్ర వున్నదని కొందరూ మితవాదులకు వున్నదని ఇంకొందరు భాత్యవాంకారులకు వున్నదని ఇంకొందరూ ఆరోపించగా అమెరికా చరిత్రలో అపూర్వమైనరీతిలో కారెన్‌కమిషన్ సమగ్ర దర్యాప్తు జరిపింది.

వర్గప్రకటనలు

కావలెను

నెలకు 120 రు. నుండి 220 రు. జీతములు గల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లుగను, P.U.C. H.S.C; S.S.L.C; and Matric Passed or failed (boys&girls) శిక్షణ పొందుటకు కావలెను. 1 రు. ఎం.ఒ., సంపిన ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారము అడ్మిషనుకు పంపబడును. Principal, B.T. & T.T. College, Brodipet, Guntur-1 (Regd. By Govt.)

దక్షిణ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

No. 11/SR/64/10/6

దక్షిణ రైల్వే, మద్రాసు డివిజన్‌లోని తాంబరం ఎలెక్ట్రిక్ కార్ షెడ్‌లో ఈ క్రింది వుద్యోగములలో పనిచేయుటకు నిర్ణీతమైన పారములలో దరఖాస్తులు 6-10-64 తేది సాయి 5 గంటలు (అండమాన్ మరియు నికోబార్‌దీవుల అభ్యర్థులకు 20-10-64తేది) లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

కేటగరీ నెం. I: ఫిట్టర్ (ఎలక్ట్రికల్) స్కేల్ రూ. 110-180. 11 ఖాళీలు. (2 ఖాళీలు షెడ్యూల్డు కులములకు కేటాయించబడినవి.

అర్హతలు: ఇంగ్లీషునందు పరిజ్ఞానము కలిగి, గుర్తింపబడిన సంస్థలనుండి యీ క్రింది వృత్తులలో దేనియందైన ఒకసర్టిఫికేటు కలిగి వుండుటెను.

1. ఎలెక్ట్రీషియన్
2. వైర్‌మన్
3. ఆర్మేచర్ వైండర్ లేక యితరసమాన అర్హతలు యేవైన గలిగి ఆయా ట్రేడులందు కనీసము 6 నెలల ఇన్‌స్టాంట్ శిక్షణ గాని లేక అనుభవము గాని కలిగియుండవలెను.

కేటగరీ నెం. II. ఫిట్టర్ (మెకానికల్). స్కేల్: రు. 110-180. ఖాళీలు 10. (2 ఖాళీలు షెడ్యూలు కులములకు కేటాయించబడినవి.)

అర్హతలు: ఇంగ్లీషు పరిజ్ఞానముతో పాటు ఒక గుర్తింపబడిన సంస్థనుండి ఫిట్టర్ ట్రేడ్‌కు సర్టిఫికేటును పొందియుండవలెను. వయస్సు: రెండు కేటగిరీలకుకూడ 1-10-64 తేదీ నాటికి 18-30 నం॥ మధ్య.

గమనిక: కేటాయించబడిన ఖాళీలకు అర్హతలుగల షెడ్యూలు కులముల అభ్యర్థులు రానియెడల ఇతరుల విషయము ఆలోచించబడును.

2. ఎన్నుకొనబడిన అభ్యర్థులు 3 నుండి 6 నెలల శిక్షణ పొందవలయును. ఈకాలములో వారికి నెలకు రు. 110 స్టయిఫండును, మరియు నిబంధనల ప్రకారం ఇతర అలవెన్సులు యివ్వబడును. శిక్షణ విజయవంతముగా ముగిసినదిన మరియు డిపార్టుమెంటు పరీక్షల పాసయిన వెంటనే రు. 110-180 జీతము మీద ఆయా ఉద్యోగములలో నియమింపబడుదురు. ఎన్నుకోబడిన ట్రెయినీలు అనివార్య పరిస్థితులందు తప్ప, సాధారణముగా శిక్షణ నుండి విరమించుకొనుటకు అనుమతింపబడరు. మరియు వీరి ట్రెయినింగు పూర్తి అయిన తరువాత, ఉద్యోగములకు యెన్నుకోబడినచో రైల్వే అడ్మినిస్ట్రేషన్‌వారు కోరినప్పుడున, కనీసము 5 యేండ్ల కాలము రైల్వే అడ్మినిస్ట్రేషన్‌నందు పనిచేయవలెను. ఈ షరతులు పాటించుటకు తప్పనిసరిమేరల ట్రెయినీలు రైల్వే అడ్మినిస్ట్రేషన్ వారికి తమ ట్రెయినింగు అర్హతలు తిరుగు జమ కట్టవలసి యుండును. పై షరతులకులోబడి వీరు తమ ట్రెయినింగు ప్రారంభించుటకు ముందుగా ఇన్‌డెమ్నిటీ బాండును, ఒక సెక్యూరిటీని, దాఖలుపర్చవలెను.

3. గరిష్ఠ వయో పరిమితుల సడలింపులు (ఎ) 5 యేండ్లవరకు (i) షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల వారికిన్ని (ii) ట్రెంచి భాషలో విద్య నభ్యసించిన్న ఇండియాలోని మాజీ ట్రెంచి స్థావరవాసులకు, (బి) రిజర్విస్టులకు 40 ఏండ్ల వరకున్నూ, (సి) యుద్ధములో పనిచేసినవారికి, వారు గజిటెడ్ ఆఫీసర్లు లేక మేజస్ట్రేట్ల ద్వారా సర్టిఫికేటు దాఖలుపర్చినయెడల, వారి యుద్ధ కాలపు సేవలు, అటుతరువాత మిలిటరీలో పని చేసిన కాలము, రెండు సేరిన కాలమువరకున్ను, (డి) 3 యేండ్లవరకు (i) సీలోన్ నుండి ఇండియాకు పంపివేయబడిన భారతీయులు - ఇందుకు నిదర్శనముగా సీలోన్ నందలి భారత హైకమిషనర్ యొక్క సర్టిఫికేటును దాఖలు పర్చినవారికిన్ని, (ii) ఇండియాలో మాజీ పోర్చుగీసు ప్రాంతములైన గోవా, దామన్, దయ్యా ప్రాంతములందు నివసించు వారికిన్ని, (ఇ) క్రమత్త నిబంధనల ప్రకారము రైల్వే సిబ్బందులుగా వుంటున్నవారికిన్ని సడలింపులు చూపబడును.

4. దరఖాస్తులను, రైల్వే సర్వీస్ కమిషన్ వారిచేగాని లేక దక్షిణ రైల్వే వారిచేగాని నిర్ణయింపబడిన ఫారములోనే పంపవలెను. వీని ఖరీదు (కింద రు. 2/- (షెడ్యూల్డు కులములు/తెగలవారికి 50 పై.) చెల్లించి, ముఖ్యమైన రైల్వే స్టేషన్లనుండి స్వయముగా పొందవలెను.

5. వయస్సు, విద్య, సాంకేతిక అర్హతలు, ఋజువు పర్చుటకు సర్టిఫైడ్ కాపీలున్నూ, ఇతర టెస్టిమోనియల్సుకు కాపీలున్నూ జత పర్చి "డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు (ట్రాక్షన్) దక్షిణ రైల్వే, తాంబరం వారికి పంపవలెను.

కవరుమీద "అప్లికేషన్ ఫార్ ది పోస్ట్ ఆఫ్ ....." అని దరఖాస్తు చేయుచున్న ఉద్యోగము పేరు స్పష్టముగా వ్రాయవలెను.

7. గడువు తేదికి తర్వాత చేరు దరఖాస్తులు మరియు పైన తెలిపిన నిబంధనలన్నీ సక్రమముగా పాటించక పంపినట్టివి నిరాకరింపబడును. ఈ పనియన్ని అభ్యర్థులతో యొట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు. ఏ విధమైన కాన్వాసింగ్ చేసినను అభ్యర్థి అనర్హుడు కాగలడు.

బొంబాయిలో గుడిసెల తొలగింపుతో సంఘర్షణ

84మందికి గాయాలు: 153మంది అరెస్టు

బొంబాయి, సెప్టెంబరు 25: నిన్న ఉదయం ఉత్తర బొంబాయిలోని 'పోలీ' వద్ద బైఠాయింపు సమ్మెదార్లు రాళ్ళు రువ్విన ఫలితంగా 68 మంది పోలీసు అధికారులు, కానిస్టేబుళ్ళు గాయపడ్డారు. గాయపడినవారిలో పోలీసు డెప్యూటీ కమీషనరుకూడా ఉన్నారు. ఆ ప్రాంతంలో అధికారుల అనుమతిలేకుండా వేయబడిన సుమారు 4,000 గుడిసెలను బొంబాయి కార్పొరేషను అధికారులు తొలగించటం ప్రారంభించటంతో ఈ సంఘర్షణ జరిగింది. ఈ సందర్భంలో 153 మందిని అరెస్టు చేశారు.

ఆ గుడిసెల్లో నివసిస్తున్నవారు అక్కడ నుండి కదలకుండా బైఠాయింపు సమ్మె జరపటంతో పోలీసులు వారిని చెదరగొట్టడానికి లాఠీలు ఉపయోగించారు. 16 మంది సమ్మెదార్లు గాయపడ్డారు. వారిలో ఒకరిని ఆస్పత్రిలో చేర్చారు. దౌర్జన్యానికి దిగిన సమ్మెదార్లను అదుపులోకి తేవటానికి పోలీసులు భాష్పవాయువును ప్రయోగించారు. ఫలితం లేకపోగా ఒకపోలీసు అధికారి శూన్యంలోకి మూడుసార్లు కాల్పులు జరిపారు.

ప్రారంభంలో పురపాలక సంఘాధికారులు, పోలీసులు గుడిసెలున్న ప్రాంతానికివెళ్ళి లౌడ్ స్పీకర్లద్వారా వాటిని తొలగించినున్నట్టు ప్రకటించారు.

ఆ సమిపంతో బైఠాయించిన పెద్దగుంపు వెంటనే తమకు వేరే ఇళ్ళు చూపించాలని కోరుతూ వినాదాలు చేయటం ప్రారంభించిందని, అధికారులను అడ్డగిస్తామనికూడా వారు శకలు వేశారని పోలీసులు చెప్పారు.

పురపాలక సంఘాధికారులు దగ్గరగా ఉన్న గుడిసెలవద్దకు వెళ్ళి అందులో నివసిస్తున్న వారిని అక్కడ నుండి వెళ్ళిపోవలసిందిగా కోరారు. ఆ సమయంలో కొందరు గుడిసెల వెనుకనుండి రాళ్ళు రువ్వారు. వారిని పారద్రోలటం జరిగింది. క్రొందురాత్రంలో విజృంభిస్తూ ఉన్న పోలీసుదళం అక్కడకు రాసాగింది. రాళ్ళు రువ్వటం ఇంకా ఎక్కువైంది. పోలీసులు భాష్పవాయువును ప్రయోగించారు. తరువాత శూన్యంలోకి కాల్పులు జరిపారు. దానితో గుడిసెలలో బైఠాయించి ఉన్నవారు ఇవతలకువచ్చి పేదల భవనాల ఆవరణల్లో ఆశ్రయాన్ని తీసుకున్నారు.

55 మందిని ఆ ప్రాంతంనుండి తొలగించారు.

బొంబాయి కార్పొరేషనులో నిన్న పోలీసు కాల్పులలపై ప్రతిపక్షాలవారు తీసుకురాదలచిన విరామ తీర్మానం వీగిపోయింది.

ఈ గుడిసెల్లో సుమారు 20,000 మంది నివసిస్తున్నారు. గుడిసెలను తీసివేయాలని వారికి అనేక నెలలక్రితం నోటీసులు యిచ్చారు. కాని వారిపై కనికరం చూపి ఇంతవరకు చర్య తీసుకోలేదు.

కార్పొరేషను ఈ ఇళ్ళను తొలగించనున్నట్టు రెండురోజులక్రితం వాటిలో నివసిస్తున్నవారికి తెలియచేయబడిందని పోలీసులు చెప్పారు.

ఈ విషయంలో ప్రభుత్వ ప్రతినిధులను పురపాలకసంఘం ఉన్నతాధికారులను కలుసుకోగోరుతున్నామని, అందుకు కొంత వ్యవధి కావాలని బైఠాయింపు సమ్మెదార్ల ప్రతినిధులు అధికారులను కోరారు. కాని పై అధికారులు మొదటి ఉత్తర్వులను రద్దుచేయనందున గుడిసెలను తొలగించటం ప్రారంభించారు.

పరిస్థితి అదుపులో ఉన్నదని పోలీసులు తెల్పారు.

దండకారణ్య-బలంగీర్-కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

టెండరు నోటీసు నెం. KB/8J/64 తేది 16-10-1964

కొత్తవలస — జైపూర్ నూతన రైల్వేమార్గము నిర్మించు సందర్భమున ఈ దిగువ తెలిపిన పనులకు అనుభవముగల రవాణా కంట్రాక్టర్లవద్ద నుండి వేరు వేరు సీలు చేసిన టెండర్లు నిర్ణీత ఫారములలో కోరబడుచున్నవి. ఈ టెండర్లు 20-10-1964 తేదీన మధ్యాహ్నము 3 గంటలవరకు అందుకొనబడును. టెండర్లు అదేదినము ఈక్రింది సంతకముదారు ఆఫీసులో మధ్యాహ్నము 3-30 గంటలకు తెరువబడును.

పని వివరము	సుమారు విలువ	ధరావతు సొమ్ము
	రు.	రు.
జైపూరునందలి స్టోర్సు డిపోనుండి జగదల్పూరు, కొడిగ్, దంతేవాడ, కస్ట్రిక్షన్ జిల్లాలలో, పేర్కొనబడిన వివిధ దంపులకు (విడివిడిగా టెండర్లు పిల్చబడెను) యీ క్రింది అయిటముల రవాణా చేయునటకు.		
i. ఒక్కొక్కటి సుమారు 42 అడుగుల పొడువునకు మించని 90 పానులు, 75 పానులు తూకము గల రైలు కమ్మెలు	5,15,864	10,317
i. ఫిష్ బోల్టులు, నట్లు, కలప -ఉక్కు- పాత యినుము-స్క్రేపర్లు, పెయింట్లు, క్రాసింగులు వగైరా	4,09,731	10,000

కాంట్రాక్టు షరతులు వగైరాలు పై పెర్కనులకు పెట్టు ఒకటికి రు. 5/- (అయిదు రూపాయలు మాత్రము) (తిరిగి ఇవ్వబడదు) లను డివిజనల్ పేమాస్టర్, డి.బి.కే. రైల్వే ప్రాజెక్టులు, జగ్‌దల్‌పూర్ (ఎం.పి) వారికి స్వయముగా గాని లేక మని ఆర్డరుద్వారాగాని చెల్లించి సదరు రసీదును క్రింద తెలిపిన వారి కార్యాలయమునందు దాఖలు పరిచి అన్ని పని రోజులలోను 19-10-64 తేది వరకు పొందవచ్చును.

ఇంజనీర్-ఇన్-చీఫ్,
దండకారణ్య-బలంగీర్-కిరిబురు రైల్వే ప్రాజెక్టులు,
జగ్‌దల్‌పూర్ ఎం. పి.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

డిపార్టుమెంటులో పడుచవడుచున్న ఫంపారశాలలకు, డైనింగ్‌కార్లకు యీ క్రింద తెలిపిన సరకులను సప్లయిదారులకు సీలువేసిన టెండరులు ది చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ (కేటరింగ్) దక్షిణరైల్వే, మద్రాసు-3 వారిచే కోరబడుచున్నవి.

టెండర్ నెంబరు	సరకు పేరు	కాంట్రాక్టు కాలపరిమితి	చెల్లించవలసిన ధరావతుసొమ్ము
1.	ఉద్దిపప్పు	* నవంబరు 1964 నుండి 6 నెలలవరకు	రు. 1,740
2.	కందిపప్పు	-డిటో-	రు. 1,780
3.	ఉప్పుడు బియ్యం	-డిటో-	రు. 1,140
4.	నువ్వుల నూనె	-డిటో-	రు. 1,250
5.	చింతపండు	-డిటో-	రు. 360
6.	ఎండుమిరపకాయలు	-డిటో-	రు. 600
7.	గ్రూపు—I		
	ఇంగువ, పెసలపప్పు, గసగసాలు, విప్పపూడి, మెంతులు	-డిటో-	రు. 300
	గ్రూపు—II		
	శెనగపప్పు, వేయించిన శెనగపప్పు, అవంగములు, ఉల్లిపాయలు, యేలకులు	-డిటో-	రు. 500
8.	వంట నెయ్యి	-డిటో-	రు. 390
9.	పాత వార్తా పత్రికలు	-డిటో-	రు. 420

* కాంట్రాక్టు యిచ్చుటకు ముందుగా యే తేదినుండి సప్లయిచేయవలసినది తెలుపబడును.

టెండరు ఫారములు అమ్ముటకు ఆఖరు తేది: 15-10-64 మధ్యాహ్నం 3-00 గంటలకు

ధరావతు సొమ్మును చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, మద్రాసు-3 వారికి చెల్లించుటకు ఆఖరు తేది 19-10-64 మధ్యాహ్నం 3 గంటలకు

టెండరులు దాఖలు చేయుటకు ఆఖరు తేది: 20-10-64 మధ్యాహ్నం 3-00 గంటలకు

టెండరు ఫారములు (ఇతరులకు మార్చరాదు) 1 నుండి 6 అయిటములకు పూర్తిగా రూ. 5/- ను, 7, 8, 9 అయిటములకు చేర్చేరుగ రూ. 5/- ను చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు-3 వారికి చేరుగాగాని లేక మని ఆర్డర్‌ద్వారా మాత్రమేగాని చెల్లించి సదరురసీదును చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు (కేటరింగ్), దక్షిణరైల్వే, మద్రాసు-3 వారి కార్యాలయమునందు దాఖలుచేసి టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు ఫారములు పొందుటకు, ఈ రైల్వే చీఫ్ క్యాషియర్, టెండర్ ఫారము ఖరీదుకై జారీచేసిన రు. 5/-ల క్యాష్ రసీదును దాఖలు పర్చవలెను.

సప్లయిచేయవలసిన సరకుల సుమారు పరిమాణమును మరియు యితర వివరములు టెండరులోపాటు యివ్వబడు టెండరు డాకుమెంట్లలో చూడవచ్చును.

మద్రాసు-3, 23-9-64

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

జీవిత భీమా సంస్థ కార్యాలయం దగ్ధం

పాతఢిల్లీలో దుర్ఘటన: 5 అంతస్థుల భవనంలో నాల్గంతస్థులు ధ్వంసం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27: నిన్న సాయంత్రం పాతఢిల్లీలో సంభవించిన తీవ్ర అగ్నిప్రమాదంలో అయిదంతస్తుల జీవిత భీమాసంస్థ భవనంలోనాలుగు అంతస్తులు ధ్వంసమై పోయాయి. ఈ భవనంలో భీమాసంస్థ ప్రాంతీయకార్యాలయం పనిచేస్తూ వచ్చింది.

లక్షలు రికార్డులు, టాబ్యులేటింగ్ యంత్రాలు, టైప్‌రైటర్లు, ఫర్నిచరు యింకా భీమాసంస్థకు చెందిన యితరవస్తువులు సాయంత్రి, సుంటలలో భస్మీపటలం అయిపోయింది.

భవనానికి, రికార్డులకు 'విస్తారంగా' నష్టం సంభవించినట్లు ఢిల్లీ అగ్నిమాపకదళం ప్రధానాధికారి చెప్పినదానినిబట్టి తెలుస్తున్నది.

దాదాపు రెండువందలదాకా టైప్‌రైటర్లు, అనేక టాబ్యులేటింగ్ యంత్రాలు యీ భవనంలో ఉన్నట్లు తెలియవచ్చింది.

సాయంత్రం 6-10 నిముషాల సమయంలో ప్రక్కన ఉన్న యిళ్ళలోనివారు, యీ భవనంలో మంటలు చెలరేగటం చూచి అగ్నిమాపకదళానికి, పోలీసులకు తెలియబరచారు.

దాదాపు 200 మంది అగ్నిమాపకదళం వారు, అయిదుగంటలసేపు సతమతమైన తరువాత మంటలు అదుపులోకి వచ్చాయి.

మంటలను ఆర్పటంలో యిద్దరు అగ్నిమాపకదళంవారు గాయపడ్డారు. ఈ సంవత్సరం యింతవరకు యింత ఘోర అగ్నిప్రమాదం సంభవించి ఉండలేదని చెపుతున్నారు.

ఒక రేడియోకంపెనీ, ఒక బ్యాంకు కార్యాలయము ఉన్న క్రిందిభాగం మాత్రం దెబ్బతినలేదు. అయినా బ్యాంకు ఉద్యోగులు ముందు జాగ్రత్తకోసం, ముఖ్యమైన పత్రాలను అక్కడినుంచి తొలగించి వేరేచోట భద్రపరిచారు.

శాస్త్రికి నెహ్రూతో సమంగా గౌరవం

కైరోలో సన్నాహాలు

కైరో, సెప్టెంబర్ 26: అధికార హోదాలో అక్టోబరు 2 వ తేదీన ఇక్కడకు రానున్న భారత ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి, ఘనమైన స్వాగతం లభించగలదని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు. శ్రీ శాస్త్రి ఇక్కడ మూడు రోజులపాటు ఉంటారు.

భారత ప్రధాని ఆగమనానికి ఇవ్వబడుతున్న ప్రాముఖ్యానికి ఆనుగుణంగా, అధ్యక్షుడు శ్రీ నాసర్, మామూలు లాంఛనాలను పాటించక, కైరో అంతర్జాతీయ విమానాశ్రయంలో శ్రీ శాస్త్రికి స్వయంగా స్వాగతం చెబుతారు. సమైక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు ఇలాంటి విశిష్టమైన మర్యాదను స్వీకరించటం ఇదే మొదటిసారి.

విబంధ రాజ్యాధినేతల ద్వితీయసమావేశానికి ముందుగా శ్రీ శాస్త్రి ఇక్కడకు రావటం వల్ల, ఆ మహాసభలో ప్రధానమైన పాత్రలు నిర్వహించనున్న రెండు ముఖ్యమైన విబంధ రాజ్యాల నాయకులు ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకునేవేలు కలుగుతుందని ఇక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

భారతవాదం నికరం చేయబడిన వైనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: కైరో విబంధదేశాలసభ ముందుకు వస్తాయని కుంటున్న ముఖ్యమైన వివిధ అంతర్జాతీయ సమస్యలపై భారత్ వ్యవహరించే వాదాన్ని నికరం చేసినట్టు తెలుస్తున్నది.

వస్తుత సూచనల ననుసరించి భారత ప్రతినిధివర్గం నిరాయుధీకరణకు, ఎలివాదాన్ని సమూలంగా తుడిచిపెట్టడానికి అర్థికి సహకారానికి ప్రత్యేక ప్రాధాన్యత నివ్వవచ్చునని తెలుస్తున్నది.

సభ ముందుకువచ్చే పెద్ద సమస్యలపై 'అభిప్రాయాలను సమగ్రపరచటానికి'గాను భారత్ కైరోసభలో పాల్గొనే వివిధదేశాల వారితో వివిధస్థాయిలో చర్చలు జరపటానికి ప్రయత్నిస్తున్నది.

కైరో, జెర్సీడ్, తూర్పు ఆఫ్రికాలను సందర్శించి ఇటీవల ఇక్కడకు తిరిగివచ్చిన విదేశాంగశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ రాజేశ్వర దయాల్, అదనపు కార్యదర్శి శ్రీ అజీం హుస్సేన్ ఆ దేశాల నాయకులతో ప్రయోజనకరమైన చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది.

శ్రీ రాజేశ్వర్‌దయాల్ నిన్న మొరాక్కో, సౌదీ అరేబియా, లెబనాన్, జోర్డాన్, కువైట్, ఇరాక్, సిరియాల రాయబారులను కలుసుకున్నారు.

టెండరు నోటీసు

రామచంద్రాపురం మునిసిపాలిటీ

ROC నెం. 2236/64C-3 21-9-64

ఈ మునిసిపాలిటీలో 1964-65 వ సంవత్సరమునకు ప్రింటింగు మరియు బైండింగు చేయుచునికి సీలువేయబడిన టెండరులు నిర్ణీత ఫారములో 8-10-64 తేదీ సాయంత్రము 4 గంటలవరకు కోరబడుచున్నవి. అదేదినము టెండరుదారుల సమక్షమునగాని లేక వారిచే అధికారము పొందిన ఏజెంట్ల సమక్షమునగాని సాయంత్రము 4-30 గంటలకు తెరువబడును. మునిసిపల్ ఆఫీసునందు టెండరు ఫారము నకై రు. 1/- చెల్లించి పొందవచ్చును. ఒక్కొక్క టెండరునకు ధరావతు సొమ్ముగా రు. 40/-లు దాఖలు చేయవలెను.

(సం) ఎస్. జగ్గిరెడ్డి,
మునిసిపల్ కమీషనర్,
రామచంద్రాపురం

ఐర్లాండ్‌లో రాష్ట్రపతి పర్యటన సమాప్తం

లండన్ మీదుగా స్వదేశానికి తిరుగు ప్రయాణం: ప్రముఖుల విడ్కోలు

లండన్, సెప్టెంబరు 26: అధికార హోదాలో సోవియట్ యూనియన్, పోలాండ్ దేశాలలో పర్యటించిన అనంతరం రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్ నేడు విమానంలో స్వదేశానికి బయలుదేరివెళ్ళారు. బ్రిటిష్ వైమానిక సంస్థకు చెందిన యిలియన్ సూపర్జెట్‌లో ఇక్కడ కొద్దిసేపు ఆగారు.

ఆయన ఎక్కిన ఎయిర్‌ఇండియా విమానం ఇక్కడనుంచి 25 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరింది.

ఆ విమానం బయలుదేరబోయేముందు మరొక విమానం తప్పని పరిస్థితులలో దిగుతున్నట్లు విమానాశ్రయం అధికారులకు వర్తమానం అందింది. హైడ్రాలిక్ యంత్రాలు పనిచెయ్యకపోవటంవల్ల అక్కడ దిగవలసి వస్తున్నట్లు అమెరికాకు చెందినదిగా భావించబడుతున్న ఆ విమానం విమానాశ్రయం అధికారులకు తెలియజేసింది.

వెంటనే వారు ముందు జాగ్రత్తకోసం తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకుని, రాష్ట్రపతి ఎక్కిన విమానాన్ని నిల్చివేశారు. అయితే ప్రమాదంలో చిక్కుకున్నట్లు తెల్పిన విమానంనుంచి ఆ తరువాత మళ్ళీ ఎట్టి సమాచారం అందనందున, ఎయిర్ ఇండియా విమానం "ఎవరెస్ట్" బయలుదేరడానికి విమానాశ్రయం అధికారులు అనుమతించారు.

చీఫ్ ఆఫ్ ప్రొటొకాల్ తరపున లార్డ్ ఫెర్రర్స్, బ్రిటన్‌లోని భారత హైకమిషనర్ డా. జీవరాజ్ మెహతా, ఇక్కడకు సొంత పనిమీదవచ్చిన పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ జి. పార్థసారథి మొదలైనవారు విమానాశ్రయంలో రాష్ట్రపతికి వీడ్కోలు చెప్పారు.

పారిస్‌లో ప్రముఖుల స్వాగతం

పారిస్, సెప్టెంబరు 26: డా. రాధాకృష్ణన్ బ్రిటన్ నుంచి భారతదేశానికి తిరిగి వెడుతూ ఇక్కడ ఓర్లీ విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగారు: భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7-30 గంటలకు మ్యూడిల్స్‌లో దిగారు.

ఫ్రెంచి ప్రభుత్వ సహాయ మంత్రి శ్రీ లూయిస్ జోక్స్, సోవియట్ రాయబారి శ్రీ సెర్గీ విసోగ్రడోవ్, భారత, బ్రిటన్, ఆస్ట్రేలియా దేశాల రాయబారి కార్యాలయాల ప్రతినిధులు విమానాశ్రయంవద్ద డా॥ రాధాకృష్ణన్‌కు స్వాగతం చెప్పారు.

కెనడా, మలేసియా, రాయబారి కార్యాలయాల ప్రతినిధులుకూడా విమానాశ్రయానికి హాజరయ్యారు.

విమానాశ్రయంలోని ప్రముఖుల విశ్రాంతి మందిరంలో రాష్ట్రపతి విందు ఆరగించారు.

ఐర్లాండ్ అధ్యక్షునికి ఆహ్వానం

కార్క్, (ఐర్లాండ్), సెప్టెంబర్ 26: "విమాత్రం వీలు ఉన్నా భారతదేశం సందర్శించాల"ని బరిక్ అధ్యక్షుడు డివలెరా భావిస్తున్నట్లు, రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్, లండన్ మీదుగా స్వదేశానికి తిరిగి వెడుతూ నేడు ఇక్కడ పత్రికాప్రతినిధులకు చెప్పారు.

"వైద్యులు అనుమతిస్తే" తాను, తమ తోటిమణి, ప్రధాని శ్రీ లేహస్, అయనభార్య, విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ బికెన్, ఆయనభార్య సమయం చూచుకొని భారతదేశంలో పర్యటించగలమని శ్రీ డివలెరా హామీ ఇచ్చారనికూడా రాష్ట్రపతి తెల్పారు.

భారత సైన్యంలో కమ్యూనిస్టులకు తావు

మాస్కో, భారత్‌ల సమిష్టి ప్రకటనపై రాజాజీ విమర్శ

తిరువిరవల్లి, సెప్టెం 27: ఇటీవల మాస్కో భారత్ వెలువర్చిన సమిష్టి ప్రకటన భవిష్యత్తులో భారత సైన్యంలో కమ్యూనిస్టులు ప్రవేశించడానికి వీలిస్తున్నదని, దీని అర్థమేమిటో, ఇది భారత్‌కు ఎటువంటి పరిస్థితిని కల్గిస్తుందో ప్రజలు బాగా ఆలోచించాలని శ్రీ సి. రాజగోపాలాచారి నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ఇది దురదృష్టకరమైన సంఘటన అని ఆయన అన్నారు. రష్యన్ కమ్యూనిస్టులు దూరాన ఉన్నారని, చైనీయులు పొరుగునే ఉన్నారని, వారు మనపై దురాక్రమణకూడా చేశారని ఆయన స్వతంత్రపార్టీ తాలూకు ద్వితీయ రాష్ట్ర సమావేశంలో మాట్లాడుతూ తెల్పారు.

శ్రీ రాధాకృష్ణన్ మాస్కో యాత్రను గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ రాజగోపాలాచారి రాష్ట్రపతి తమ మంత్రివర్గం యిచ్చిన హుకుం ప్రకారం నడుచుకోవలసిందేనని తెలుపుతూ ఆయనవట్ల తమ సానుభూతిని తెలిపుచ్చారు.

నెహ్రూ వాణాలను ముద్రించటానికి కాంగ్రెసు పార్టీ చేసుకున్న నిర్ణయాన్ని ఆయన ఖండించారు. నెహ్రూ చేసినవన్నీ అప్పులేనని పార్టీవట్ల విశ్వాసత, భయభక్తులు ఆయన పట్ల ఆ విధంగా తప్పులు చేయించిందని శ్రీ రాజగోపాలాచారి అన్నారు. నెహ్రూ వాణాల సమయంలో పార్లమెంటు ఏకగ్రీవమోదాన్ని తెల్పితే తప్పకు ఎటువంటి జవ్యంతరం లేదని ఆయన తెలియచేశారు.

బ్రిటిష్ పారిపాలనలో ప్రభుత్వం కోర్టు నిర్ణయాలను మన్నించి ఆప్రకారం నడుచుకునేది ఈ రోజుల్లో, కోర్టు కాంగ్రెసు ప్రభుత్వానికి నిరుద్ధమైన తీర్పు చేదే సాయిస్తే కాంగ్రెసు రాజ్యాంగాన్నే మార్చివేస్తుందని ఆయన ఆలోచించారు.

కాంగ్రెసును అధికారంనుండి తొలగించటానికి ప్రజలు స్వతంత్రపార్టీలో చేరాలని ఆయన ఉద్బోధించారు.

మద్దికెర విషాద సంఘటన కారణం

కలరా అయిఉంటుందని అనుమానం

హైదరాబాదు, సెప్టెంబరు 26: కర్నూలుజిల్లా మద్దికెర గ్రామంలో ఈ నెల 18 వ తేదీన మధ్యాహ్నం భోజనం తిన్న 38 మంది పిల్లలు మరణించడానికి దారి 200 మంది అస్వస్థతపొందడానికి కారణం ఆ భోజనంలో కలరా క్రిములు కలసి ఉండటమే నని ఈ ఉదంతాన్ని పర్యవేక్షించిన త్రిసభ్య సంఘం ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో తెలిపింది.

ఈ సంఘంలో రాష్ట్ర ప్రజారోగ్య శాఖ డైరెక్టరు, మెడికల్ సర్వీస్ డైరెక్టరు, జిల్లా కలెక్టరు ఉన్నారు.

అయితే రసాయనిక పరీక్ష జరిగి ఫలితం తేలిన తరువాతగాని ఈ విషాద సంఘటనకు అసలు కారణమేమిటో చెప్పజాలకపోవచ్చని కూడా వీరు అభిప్రాయపడ్డారు.

ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డా. గులాం అహ్మద్, ఈ విషయాలపై ఇవాళ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, కలరా క్రిములు ఆహారానికి సోకడమే, ఈ మరణాలకు కారణమై ఉంటుందన్నారు. అంతేకాని విషంకలిసిందువల్ల అయిఉండదన్నారు.

శివప్ప విడుదల

బెంగుళూర్, సెప్టెంబరు 26: మైసూర్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు సంయుక్త సోషలిస్టుపార్టీకి చెందిన కర్నాటక రాష్ట్ర సంఘం అధ్యక్షుడు అయిన శ్రీ ఎస్. శివప్ప సుమారు 35 మంది నేడు విడుదల అయినారు. 'భారత్ బంద్' సందర్భంలో వీరు నిన్న అరెస్టు చేయబడ్డారు.

నిషేధాజ్ఞలను ఉల్లంఘించటానికి యత్నిస్తూ ఉండగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో వీరు అరెస్టయినారు.

క్రీడారంగం

డేవిస్‌కప్ టెన్నిస్:

ఆస్ట్రేలియాపై అమెరికాకు 2-1 మ్యాచీల ఆధిక్యత

బ్రిస్బేన్ (ఆస్ట్రేలియా), సెప్టెంబర్ 26: డేవిస్‌కప్ టెన్నిస్ కడపటి ఘట్టం (ఛాలెంజ్ రౌండ్) పోటీలలో నేటికి అమెరికా (నిరుటి విజేతలు) ఆస్ట్రేలియాపై 2-1 మ్యాచీల ఆధిక్యత సంపాదించింది. ఇంకా రెండు సింగిల్స్ మ్యాచీలు మిగిలి వున్నవి.

నిన్న జరిగిన సింగిల్స్ మ్యాచీలలో మెకెన్జీ (అమెరికా), స్టోలీపై (ఆస్ట్రేలియా) 6-1, 9-7, 4-6, 6-2 గేములతోను, ఎమర్సన్ (ఆస్ట్రేలియా), రాల్‌స్టన్‌పై (అమెరికా) 6-3, 6-1, 6-2 మ్యాచీలతోను గెలుపు సాధించారు.

నేడు జరిగిన డబుల్స్ పోటీలో మెకెన్జీ, రాల్‌స్టన్‌లు (అమెరికా) ఆస్ట్రేలియనులపై 6-4, 4-6, 4-6, 6-3, 6-4 గేములతో గెలుపొందారు.

26 మంది క్రికెట్ ఆటగాళ్ళ ఎన్నిక

ట్రయల్ పోటీలలో రెండవ ఘట్టం

మద్రాసు, సెప్టెంబర్ 26: ఆస్ట్రేలియాతో జరిగే క్రికెట్ టెస

ప్రభుత్వస్థాయిలో ఆహారధాన్యాల రవాణా: దక్షిణాదిమంత్రులనిర్ణయం

వచ్చే పంటల ధరల విధానంపై అంగీకారం

మద్రాస్, సెప్టెంబర్ 26:

దక్షిణాదిరాష్ట్రాల మధ్య ధాన్యము, బియ్యం రవాణా అనుమతించబడిన ఏజంట్లద్వారా ప్రభుత్వాల స్థాయిలో జరగాలని ఇవాళ మధ్యాహ్నం ఇక్కడ సమావేశమైన ముఖ్యమంత్రులు అంగీకరించారు.

రెండుగంటలసేపు సమావేశానంతరము కేంద్ర ప్రభుత్వము పుత్తడ్సులు జారీచేయగానే ఈ నిర్ణయం త్వరలోనే అమల్లోకి రాగలదని మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం వెల్లడించారు.

అంతరరాష్ట్రరవాణాలో వర్తకులు అనుసరిస్తున్న అనేక అవాంఛనీయమైన అలవాట్లు ప్రభుత్వముల స్థాయిలో రవాణా జరిగితే నివారణకాగలవని శ్రీ భక్తవత్సలం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మద్రాస్‌కు కావలసిన సరుకును సరఫరాచేయడానికిసిద్ధంగా వుంది. అయితే ఆంధ్రనుండి ఈ రాష్ట్రానికి సరుకురవాణా సరిగాలేదు. ఆంధ్రలోని వర్తకులుప్రభుత్వము నిర్ణయించిన ధరకు అమ్మడానికి ఇష్టపడకపోవడము ఇందుకు ఒక కారణము. అంతేగాక మద్రాస్‌వర్తకులు కొందరు ఆంధ్రనుండి తెప్పించిన సరుకును పెక్కున లాభము లభిస్తున్నందున కేరళకు రవాణా చేయడము ప్రారంభించారు. ప్రభుత్వకాలాను రవాణాజరిగితే ఈ అక్రమాలు తొలుగుతాయి. ఇందువలన అవసరమైతే సరుకును నిర్బంధముగా సేకరించే అవకాశముకూడా వుంటుంది." అని శ్రీ భక్తవత్సలం చెప్పారు.

ముఖ్యమంత్రులు దక్షిణ మండలంలో ధాన్యము, బియ్యానికి వుండవలసిన ధరలతీరును కూడా సిఫార్సుచేశారు.

ఈ విషయాన్ని ఢిల్లీలో ఇంకా పరిశీలించి అక్టోబరు ప్రారంభములో నిర్ణయం ప్రకటించబడుతుందని సమావేశానంతరము కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలియజేశారు. అక్టోబరునుండి మార్చి లేదా ఏప్రిల్‌వరకు మహసూల్ అయ్యేసంటలకు ఈధరలు వర్తిస్తాయన్నారు. కురవై పంట కూడా ఈధరల్రకిందకు వస్తుంది.

సమావేశము ఆమోదించినధరవరలవిధానము ఇవ్వకుండా ఇది సిఫార్సుమాత్రమేనని కేంద్రమంత్రివర్గము పరిశీలించి నిర్ణయం చేయవలసివుందని శ్రీ సి. సుబ్రహ్మణ్యం చెప్పారు.

పశ్చిమ మండలం, ఉత్తర మండలం ఆహార మంత్రుల సమావేశము 28వ తేదీన్లోను తూర్పుమండలం సమావేశము 30 తేదీన కలకత్తాలో జరుగుతుందని కేంద్ర ఆహారమంత్రి చెప్పారు.

సమావేశమునకు శ్రీ సుబ్రహ్మణ్యం గాక మద్రాస్ తరఫున ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం, ఆహారమంత్రి శ్రీ మన్నాడియార్, ఆంధ్ర తరఫున ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, ఆహారమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి, మైసూరు తరఫున ముఖ్యమంత్రి శ్రీ [illegible]రంగప్ప, ఆహారమంత్రి శ్రీ యం. వీ. కృష్ణప్ప, కేరళ తరఫున రెవిన్యూలోర్డు, రెండవ సభ్యుడు శ్రీ పి. ఎస్. నాయ్యనాథన్ నాయకత్వమున ఉద్యోగుల బృందము హాజరయ్యారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి సూచన

ప్రతిరాష్ట్రమును ప్రత్యేక మండలంచేసి, ప్రభుత్వేతర కాకాను ఆహారధాన్యాల రవాణాను దిగ్బంధముచేస్తే తప్ప ఆహారసమస్య శాశ్వతముగా పరిష్కారంగాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సూచించారు.

ఈ విధానాలు సమసరించి కేంద్ర ప్రభుత్వము విశ్లేష ధరలకు మిగులు రాష్ట్రాల మండి ధాన్యములను ఖరీదుచేసి అవసరమైన రాష్ట్రాలకు రవాణా చేయగలదు, లేకపోతే అంతరరాష్ట్ర రవాణా ప్రభుత్వ స్థాయిలో జరగాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

ఆంధ్రనుంచి ఉప్పుడు బియ్యం సరఫరా

ఆంధ్రనుండి 2 రోజుల్లో ఉప్పుడుబియ్యం రాగానే మద్రాస్ నగరంలో పరిస్థితి చక్కబడవచ్చు. కాకినాడ కాకినాడ కార్పొరేషన్ సహకార సంఘాలకు 682 టన్నులు, వర్తకులకు 726 టన్నులు కేటాయించారు. ఈ సరుకు పోయవారంనుండి వస్తుంది.

వచ్చే బియ్యానికి సంబంధించినంతవరకు సహకార సంఘాలకు 1840 బస్తాలు అందాయి. వర్తకులద్వారా 1180 బస్తాలు చేరాయి. వర్తకులవద్ద 5029 బస్తాలు నిల్వ వుంది.

వర్తకులకుసుబ్రహ్మణ్యం హెచ్చరిక

ధాన్యము, బియ్యానికి ప్రభుత్వము నిర్ణయించిన ధరలతో సహకరించకపోతే తీవ్రపరిణామాలు తప్పవని కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వర్తకులను హెచ్చరించారు.

సాయంత్రం సత్యమూర్తి భవన్‌లో జిల్లా కాంగ్రెస్ సంఘం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఇనాక టూపాదించిన కొత్త ప్రభుత్వద్వారా నిర్ణీత ధరలకు ప్రజలకు ధారళముగా ఆహారము సంపూర్ణ కాగలదని ఆశిస్తున్నారని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

భారత ప్రభుత్వము వచ్చేప్రణాళికలో వ్యవసాయోత్పత్తి వృద్ధిఅయ్యే వరకాలను చేరుస్తున్నట్లు, ఎరువులు, పరికరాల కొనుగోలుకు బేదరికాలాంగానికి ప్రభుత్వము విరాళాలద్వారా సహాయం చేయగలదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. ధరలు అధికముగావుండటం సౌభాగ్య సూచకమని ఆయన అన్నారు. సభకు శ్రీ టి. చంగల్వరాయన్ అధ్యక్షత వహించారు.

కేరళకు సుబ్రహ్మణ్యం ప్రయాణం

మద్రాస్, సెప్టెంబర్ 26: కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఆంధ్ర వ్యవసాయం ఆహారమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డితోకలసి వచ్చేవారం త్రివేంద్రము వెడతారు. వీరు కేరళలో ఆహార పరిస్థితిని పరిశీలిస్తారు.

తూర్పుగోదావరి మిల్లర్ల విజ్ఞప్తి

మద్రాస్, సెప్టెంబర్ 26: బంగారు తీగెల బియ్యానికి కనీసము క్వింటాల్‌కు రు80లు ధరనిర్ణయించాలనికోరుతూ తూర్పు గోదావరి జిల్లా రైసుమిల్లర్ల సంఘంతరఫున కేంద్ర ఆహారమంత్రికి నేడు సంఘం అధ్యక్షుడు శ్రీ వై. నారాయణ మూర్తి ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

వస్తువులు మార్కెట్ పరిస్థితులనుబట్టి సేకరణ ధరలను నిర్ణయించినందుకు భారత ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఎక్కువగా ధనవంతులు వాడే సన్నము, అతిసన్నము బియ్యానికి ధరలు నిర్ణయించడములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము న్యాయం చేకూర్చలేదని విజ్ఞప్తిలో తెలియజేశారు.

విజ్ఞప్తిలో ఇంకా ఇలా తెలియజేశారు: "గోదావరి జిల్లాల్లో, పండే బంగారు తీగెలకు ఇతర రకాలతోపాటు ధరలు నిర్ణయించలేదు. ఇటీవల పెంచిన ధరలనుకూడా అమలు జరుపలేదు. ఈ బియ్యాన్ని రాష్ట్రంలో వాడరు. మైసూర్, గుజరాత్ బొంబాయి ఎగుమతి అవుతాయి. అక్కడ ధనవంతులు వీనిని వినియోగిస్తూ వుంటారు. సదస్యుల గతి వాడే అక్కుల్ల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎల్లాంటి సంకోచములేకుండా ధరలను హెచ్చించారు. అక్కుల్లకు క్వింటాల్‌కు రు 12 అవరకు హెచ్చించారు. ఇతర రకములకు హెచ్చింపు ఇంకా ఎక్కువగావుంది. మొలకొలుకులు విషయంలోగూడా ప్రభుత్వము ఉదారముగా వుంది. రాష్ట్రంలోను, మద్రాస్‌లోను పై తరగతి జనమువాడే ఈ రకానికి హెచ్చింపు రు 14–50 ల వరకు వుంది. సన్నాలు, ఢిల్లీ భోగాలకు రు 14 వరకు హెచ్చించారు.

కిడిసాంబ, కృష్ణకాటుకలు, బంగారు తీగెలవిషయంలో మాత్రము రాష్ట్రప్రభుత్వము పీనాసితనము చూపించింది. ఇవి ఎక్కువగా గోదావరి జిల్లాలో పండుతాయి. మొలకొలుకులు వగైరాలతో సమానముగా హెచ్చించాలంటే బంగారు తీగెలధర కనీసము క్వింటాల్ రు 80–35 లుగాను కిడిసి రు 75-66 లుగాను కృష్ణ కాటుకుం ధర రు 72 – 70 లుగా వుండాలి. ఇందువలన గోదావరినుండి ఎగుమతి అయ్యే ధాన్యంఎడల పక్షపాతము కనిపిస్తున్నది. ఈ పక్షపాతము బంగారుతీగెలవట్ల స్పష్టముగా గోచరిస్తున్నది. ఇందుకు ప్రభుత్వము చెబుతున్న కారణాలు సమర్థనీయంగాలేవు. అందువలన బంగారుతీగెల ధరను కనీసము క్వింటాల్ రు 80 లకు హెచ్చించాలని కోరుతున్నాము."

దక్షిణాది రాష్ట్రాలు అన్నింటిలో ధరలు ఒకేస్థాయిలో వుండాలనికూడా తూర్పు గోదావరి మిల్లర్ల సంఘంవారు సూచించారు. మిల్లర్ల స్థాయిలో ధరలను నిర్ణయించునప్పుడు వారికి అయ్యే ఇతరఖర్చు అన్నింటినీ దృష్టిలో పుంచుకోవాలని, జిల్లాలమధ్య, రాష్ట్రాలమధ్య రవాణాకు నిర్బంధాలవలన, జిల్లా లధికారులు ఇస్తున్న పుత్తర్వుల వలితముగా ధరలు పెంచినా కొరత పరిస్థితి పోవడము లేదనికూడా తెలియజేశారు.

శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి భారతప్రధాని అయిన తరువాత మొదటిసారి మొన్న 23 వ తేదీన దలైలామా వారిని కలుసుకున్నారు. పార్లమెంటుభవనంవద్ద దలైలామాకు, శ్రీ శాస్త్రి స్వాగతం ఇస్తున్న దృశ్యం.

చతుర్థప్రణాళికకు రు. 24,000 కోట్లు

ప్రణాళికా సంఘం చర్చలు: నూటికి 6.7 పంటుల అభివృద్ధి వుండగలదని ఆశాభావం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:

చతుర్థ పంచవర్ష ప్రణాళికకు కేటాయించదగు మొత్తంగురించి ప్రణాళిక సంఘం నేడిక్కడ రెండు గంటలకుపైగా చర్చించింది. వివిధ రంగాలకు 24 వేల కోటిరూపాయలు ప్రత్యేకించడానికై సిద్ధపరచబడిన ఒక నివేదిక ఆధారంగా నేటి సమావేశంలో చర్చ జరిగింది. ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అధ్యక్షత వహించారు.

ప్రణాళిక అమలు ఫలితంగా ఆర్థికాభివృద్ధి అన్ని రంగాలలోను కలిపి నూటికి 6.7 వంతులు వుంటుందని అంచనావేశారు. ఒక్క వ్యవసాయం మాత్రమైతే నూటికి 5.6 వంతులు వుంటుంది. పరిశ్రమలలో నూటికి 12 వంతులు వుంటుంది.

ప్రణాళికకు మొత్తం పెట్టుబడి యింకా నిర్ణయించవలసి వున్నది. సంఘసభ్యులు లేవు గూడా తిరిగి సమావేశమై తమ సిఫారసులను పై నివేదికకు జోడించబోతున్నారు. సెప్టెంబరు 28 వ తేదీన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో వీటిని పరిశీలిస్తారు.

మొత్తం పెట్టుబడిగురించి మూడు ఆలోచనలు వున్నవి: ఒకటి 21 వేల కోట్ల రూపాయలు, రెండవది 22,500 కోట్ల రూపాయలు, 24,000 కోట్ల రూపాయలు.

మంత్రివర్గం ఆమోదంరాగానే ప్రణాళికా సంఘం మెమొరాండం ముసాయిదా తయారు చేస్తుంది. దానిని జాతీయ అభివృద్ధిమండలి అక్టోబర్ 27, 28 వ తేదీ సమావేశాలలో పరిశీలిస్తుంది.

వివిధరంగాల అవసరాలకు, లభ్యంకాగల నిధులకు మధ్య వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ప్రణాళికాసంఘం ప్రయత్నిస్తూ వున్నది:

సంఘసభ్యులు వివిధ విభాగాల అధినేతలతో నిన్న సమావేశాలు పూర్తిచేసిన మీదట, 22,500 కోట్ల రూపాయల పెట్టుబడిని నిర్ణయించే అవకాశం చాలా కలదంటున్నారు. ఇప్పటి ప్రణాళికలో కొత్త ప్రణాళికా కాలానికి తేలే బకాయిలే 2,500 కోట్ల రూపాయలు అవసరంకావచ్చు. ఈ మొత్తంకూడా పై అంచనాలో చేర్చబడింది.

ఎంతపొదుపు, మితంచూపినా వివిధ కార్యక్రమాలకు 24 వేల కోట్ల రూపాయలు అవసరమై వుంటుందని అనుకొంటున్నారు.

మొదట అనుకొన్న 30 వేల కోట్లరూపాయలను 24 వేల కోట్ల రూపాయలకు తగ్గించిందువల్ల అసలు లక్ష్యాలుకానిప్రాధాన్యాలుకాని పోలేదని అభిజ్ఞవర్గాలు తెలియజేస్తున్నవి.

24 వేల కోట్ల రూపాయల పెట్టుబడి కయితే వంపిణీలు యిలా వుంటవి.

వ్యవసాయం—3400 కోట్లు (ప్రభుత్వ రంగానికి 2700 కోట్లు, ప్రయివేట్‌రంగానికి—700 కోట్లు).

పరిశ్రమలు: 6500 కోట్లు (ప్రభుత్వ రంగానికి 3500 కోట్లు, ప్రయివేట్ రంగానికి 2000 కోట్లు).

చతుర్థ ప్రణాళిక 20 వేలకోట్ల రూపాయలు లభ్యం కాగలవని అంచనా వేసివున్నారు. మిగిలిన అంచనాలలోనే రెండుమూడు నెలల్లో ఇంకా సరిదిద్దిన మొత్తం చెప్పబోతున్నారు.

'జవహర్ జ్యోతి'

నవంబరు 14 నుండి దేశ ప్రాంతాలలో పర్యటన

కటక్, సెప్టెంబరు 27: శ్రీ నెహ్రూ జన్మదినోత్సవమైన నవంబరు 14 వ తేదీనుండి యువజన కాంగ్రెసువారు 'జవహర్ జ్యోతి' అనే జ్యోతిని దేశంలోని వివిధ ప్రాంతాలకు తీసుకునివెళ్తారని ఇక్కడ తెలియవచ్చింది.

ఈ జ్యోతిని ఢిల్లీనుండి రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మైసూరు, కేరళ, మద్రాసు, ఆంధ్ర, ఒరిస్సాలగుండా తీసుకునివెళ్తారు. తర్వాత దానిని దుర్గాపూర్ తీసుకుని వెళ్తారు. అక్కడ కాంగ్రెసు మహాసభ ప్రారంభ సమయాన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఆ జ్యోతిని స్వీకరిస్తారు. కాంగ్రెసు మహాసభ పూర్తయ్యాక దానిని బీహారు, యు. పి, హిమాచల్ ప్రదేశ్, వంజాబులకు తీసుకునివెళ్ళి చివరకు ఢిల్లీకి తెస్తారు.

ఈ ప్రయాణసమయంలో జ్యోతిని లాగా అలంకరించబడిన ఒక బస్‌లోఉంచి తీసుకునివెళ్తారు. ఇందులోని ఉద్దేశం ప్రజలకు శ్రీ నెహ్రూ ఉన్నతాదర్శాలను గుర్తుకు తెచ్చి వాటిని ప్రజల మనస్సులలో గాఢంగా నాటడమే.

మొదటిరోజున జ్యోతిని శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వంలో తీసుకునివెళ్ళేనిమిత్తం ఆమెను నప్పించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. (యూఎన్ఐ)

'సాదిక్ నిజాయతీని శంకించే వీలులేదు'

నందా ప్రకటన: కాశ్మీర్ పరిణామాలపై పార్లమెంటు ఇష్టాగోష్ఠి సలహాసంఘం చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: కాశ్మీర్‌లో ఇటీవల సంభవించిన కొన్ని పరిణామాలుసహా ఆ రాష్ట్రం వ్యవహారాలు, నేడు ఇక్కడదేశీయాంగశాఖ తాలూకు పార్లమెంటు ఇష్టాగోష్ఠి సలహాసంఘ సమావేశంలో చర్చకు వచ్చాయి.

కాశ్మీర్ ప్రస్తుతప్రధాని శ్రీ జి. ఎం. సాదిక్ నిజాయితీని శంకించే అస్కారంలేదని, ఉత్పత్తిమక్కువ చేయడానికి తగిన సమర్థత ఆయనకుకలదని, రాష్ట్రంలో నిర్దుష్టమైన పరిపాలనావ్యవస్థను ఏర్పాటుచేయడానికి ఆయన ప్రయత్నిస్తున్నారని, సమావేశానికి అధ్యక్షత వహించిన దేశీయాంగమంత్రి శ్రీ జి. ఎల్. నందా చెప్పారు.

శ్రీ సాదిక్, అధికారంలో ఉండాలన్న వ్యామోహం ఎన్నడూ వ్యక్తంచేయలేదనికూడ శ్రీ నందా చెప్పినట్లు తెలిసింది. రాష్ట్రశాసన సభలో తమకు అధిక సంఖ్యాకుల మద్దతు కలదని శ్రీ సాదిక్, ఆయన సహచరులు విశ్వసిస్తున్నారని దేశీయాంగమంత్రి తెల్పారు.

కాశ్మీర్‌ను భారతదేశంలో అంతర్భాగంగా మాడాలనీ, ఎలాంటి అనిశ్చయ వాతావరణం సృష్టించరాదనీ పార్లమెంటు సభ్యులుప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ఆ రాష్ట్రానికి సంబంధించి రాజ్యాంగంలో గల 370 అధిక రణాన్ని రద్దుచేసే విషయం కూడా చర్చకువచ్చినట్లు తెలుస్తోంది.

శ్రీ నందా, చర్చకు ప్రత్యుత్తరమిస్తూ, కాశ్మీర్‌లో అస్థిరతనుగాని, కల్లోలాన్నిగాని కొనసాగనిచ్చేది లేదని ప్రకటించారు.

రాజ్యాంగంలోని 370 అధికరణాన్ని రద్దుచేయటం అవసరమని అంగీకరిస్తూ, ఇందుకు కొన్ని రాజ్యాంగ సంబంధమైన విధానాలు అనుసరించవలసి ఉంటుందని శ్రీ నందా తెల్పారు. ఆ అధికరణాన్ని రద్దుచేయ్యాలన్న సూచన ముందు రాష్ట్రప్రభుత్వం నుంచి రావాలని చెప్పారు. "క్రమక్రమంగా జరుగవలసినవన్నీ జరుగుతాయ"ని ఆయన అన్నారు.

కొన్నికేంద్రశాసనాలు ఇదివరకే ఆ రాష్ట్రానికి వర్తింపజేయబడిన సంగతి శ్రీ నందా ఈ సందర్భంలో పేర్కొన్నారు.

బక్షీగులాం మహమ్మద్ ఎత్తుగుగూర్చి కూడా సంఘం చర్చించింది. ఆయన అరెస్టుల్లో రాష్ట్రంలో సంఘ వ్యతిరేక శక్తులు బలపడుతాయేమోనన్న భయం కొందరు సభ్యులు వ్యక్తంచేశారు.

బక్షీగులామ్ మహమ్మద్ మీద కొంత కాలంగా ఆరోపణలు ఉన్నాయని శ్రీ నందా సలహా సంఘానికి చెప్పినట్లు తెలిసింది.

ఢిల్లీ-శ్రీనగర్ లమధ్య ప్రత్యేక టెలిఫోన్

కేవలం ప్రభుత్వ వినియోగానికై ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: కేవలం అధికారుల వినియోగం కోసం న్యూఢిల్లీ-శ్రీనగర్ లమధ్య ప్రత్యేక టెలిఫోన్ సదుపాయం ఏర్పాటుచేయబడినట్లుతెలుస్తోంది. దీనివల్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆలస్యం లేకుండా సమాలోచనలు జరిపే వీలు కలుగుతుంది.

అధికారులు అవసరమైన సమాచారం ఇచ్చి పుచ్చుకునేందుకు ఇలాంటి టెలిఫోన్ సదుపాయం అవసరమని ఇటీవల అందిన వార్తలు తెలుపుతున్నాయి.

హైకోర్టులో నిగం అప్పీలు

ట్రిబ్యునల్ విమర్శను కొట్టివేయాలని అభ్యర్థన

అలహాబాదు, సెప్టెంబరు 25: గోండా సాల్టిమెంటరీ నియోజకవర్గం ఎన్నిక నిర్వహించిన గోరఖ్‌పూర్ మాజీ కమిషనర్ శ్రీ నిగం. ఎన్నిక ట్రిబ్యునల్, రాంరతన్‌గుప్తా ఎన్నిక రద్దుచేస్తూ ఇచ్చిన తీర్పులో తనపై చేసిన విమర్శలను కొట్టివేయాలని అర్థిస్తూ, అలహాబాదు హైకోర్టులో అప్పీలు దరఖాస్తు దాఖలు చేసుకున్నారు. ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తి పదరేలు, నిగం తరఫున్యాయవాది చెప్పిన సమాధానాన్ని విన్నమీదట, సోమవారంనాడు సవరించిన తీర్పులు జారీచేయడానికి ఈ అప్పీలు దరఖాస్తును మరో "బెంచి"కి పంపారు.

క్రితం జనరల్ ఎన్నికలలో గోండా పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రాంరతన్‌గుప్తా, స్వతంత్రపార్టీ అభ్యర్థి దండేకర్‌ను ఓడించి లోక్‌సభకు ఎన్నికైనారు. కాని దండేకర్ ఈ ఎన్నిక చెల్లదంటూ దాఖలుచేసిన అర్జీని ఎన్నిక ట్రిబ్యునల్ అమోదిస్తూ, బాలట్ పెట్టెలలో ఓట్లు తారుమారుచేసినందున రాంరతన్‌గుప్తా ఎన్నికైనారని, ఆ ఎన్నిక చెల్లదనిప్రకటించి, దండేకర్ చెప్పినట్లు తీర్పు ఇచ్చింది. అంతేగాక రాంరతన్‌గుప్తా చెప్పడానికి రిటర్నింగ్ ఆఫీసర్ నిగం కారకుడని, అవినీతి మార్గాల ద్వారా గుప్తాను గెలిపించడానికేనే, ఎన్నికల అనంతరం స్పెషల్ బాలట్ డివిజన్‌కు కమిషనర్‌గా సమోజ్ అయినాడని, ట్రిబ్యునల్ తన తీర్పులో పేర్కొన్నది.

సమాచార, ప్రచారశాఖలో 48 సంఘాలు రద్దు

దేశీయాంగశాఖ ఇచ్చిన ఆదేశం పాటింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: సమాచార, ప్రచారశాఖల మంత్రిత్వశాఖకు, దాని వివిధ ప్రచారసంస్థలకు అనుబంధింపబడిన 72 సంఘాలలో 48 ని రద్దుచేశారు.

గత ఆగస్టులో దేశీయాంగశాఖ అన్ని శాఖలకు జారీచేసిన ఆదేశాన్ని అనుసరించి ఇట్టిచర్య తీసుకున్నారు.

రద్దు చేయబడిన 48 సంఘాలలో పత్రికా సలహాసంఘం, ఆకాశవాణి పామరస్యసంఘం, ముద్రాపకుల సంఘానికి సంబంధించిన కమిటీ, నాటకవిభాగానికి సలహాలను ఎన్నుకునే సంఘం, మున్నగునవి ఉన్నాయి.

14 సంఘాలను ఒకదానితో మరొకదానిని కలిపివేశారు. దానితో ఇప్పుడు మిగిలిఉన్న సంఘాలసంఖ్య 24. వార్తా ప్రచురణ సలహా సంఘం, కేంద్ర పత్రికా అర్థతలసంఘం, ఫిల్ము సలహాసంఘాలు, ఫిల్ము సలహామండలి 'కురుక్షేత్ర', 'యోజన'ల సంపాదక మండలి, ప్రణాళికా ప్రచారపు డైరక్షను, సమన్వయపు సంఘం, ఆకాశవాణి ప్రసారాల శాస్త్ర సంఘాలను రద్దుచేయకుండా ఉంచారు.

ఈ సంఘాలలో పనిచేసేవారిని వీససంఖ్యలో ఉంచుతారు. మిగతాసంఘాలను కొనసాగించే సమస్యను సదా పరిశీలిస్తూ ఉంటారని తెల్పబడింది.

"రాజ్‌కపూర్-శంకర్"ల దరఖాస్తు కొట్టివేత

బొంబాయి, సెప్టెంబరు 25: ఏ పత్రం ఆధారంగా తమ ఆవరణ సోదా చేయడానికి వారంటు జారీకాబడిందో ఆ పత్రాన్ని పరిశీలించేహక్కు తమకు కలదని ప్రఖ్యాత హిందీ నటుడు రాజ్‌కపూర్, సంగీత దర్శకుడు శంకర్ పెట్టుకున్న దరఖాస్తును అడిషనల్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు శ్రీ మోనా వేదు త్రోసివుచ్చారు.

"ఇది యథార్థానికిలేదా చట్టానికి సంబంధించిన రికార్డులో భాగంకాదు. నేను దానిని చదవినంత మాత్రాన అది రికార్డులో భాగంకాబోదు. కనుక శిక్షాస్మృతి 548 సెక్షన్ ఇస్తున్న సౌకర్యం మీకు వర్తించదు. కాబట్టి అధికారులు ఆ పత్రాన్ని మీకు చూపమా అక్కర్లేదు, అందులోని అంశాలు మీకు చెప్పాల్సిన నవీలేదు" అని వివరించారు.

గత వారంలో ప్రముఖ సినీ నటీనటుల సంగీత దర్శకుల ప్రసారాలను, కార్యక్రమాలను కేంద్రప్రభుత్వ అధికారులు దాడిచేసి రు. 33 లక్షల విలువకు కరెన్సీ, బంగారం, తదితర వస్తువులు వశపరచుకున్న సంగతి విదితమే.

బొగ్గుకు మార్కెట్ల అన్వేషణ

నిరుత్సాహంగా వున్నట్లు కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 25: ఇరుగు పొరుగు దేశాలలో భారతదేశం బొగ్గుకు మార్కెట్లు కోసం జరుగుతున్న అన్వేషణ ఉత్సాహజనకంగా లేదని, ఇందుకు మన ఈ బొగ్గు మంచిరకానికి చెందింది కాకపోవడమేనని ఉక్కుగనుల మంత్రి శ్రీ సంజీవరెడ్డి లోక్‌సభలో శ్రీ రామేశ్వర్ తాంతియా ప్రశ్నకు సమాధానం ఇస్తూ చెప్పారు.

ఖనిజ వ్యాపారసంస్థ బర్మాతో కుదుర్చుకున్న ఒప్పందాన్నిగూర్చి శ్రీ సంజీవరెడ్డి ఈ సందర్భంలో వివరించారు. ఈ ఒప్పందం ప్రకారం బర్మాకు సాలుకు 226 వేలటన్నుల బొగ్గు, 10 వేలటన్నుల "గట్టికోకు" కొన్నన మూడు సంవత్సరాలపాటు బర్మాకు ఈ సరుకు సప్లయి చేయవలసి వున్నదన్నారు. ఈ ఎగుమతులకు చెల్లింపుగా బర్మా మనకు బియ్యం ఇవ్వాలనే షరతు ఇందులోలేదన్నారు.

ఆహారవిధానానికి అసమ్మతి

జనసంఘంచే సమూహ నిరాహారదీక్షలు

హైదరాబాద్, సెప్టెంబరు 24: ప్రభుత్వ ఆహారవిధానమునకు అసమ్మతిగా జనసంఘం ప్రారంభించిన సమూహనిరాహార దీక్షలు సందర్భమున మూడవరోజున డజన్ మందిస్త్రీలతో సహా సచివాలయానికి చేరిన 26 గురు సభ్యబృందానికి రాష్ట్రజనసంఘం కార్యదర్శి శ్రీ ఎ. లక్ష్మీనారాయణ నాయకత్వము ఏర్పించారు. వీరిలో నగరమహిళా జనసంఘం అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి జిల్లామహిళాజనసంఘం నాయకురాలు శ్రీమతి రమాదేవి వున్నారు.

వేడు ఉదయం 7 గంటలకు నిరాహారదీక్ష ప్రారంభమైంది. శాంతి భద్రతలను విశ్లేషిట్టుటకు పోలీసులు బాహాళ్యంగా బందోబస్తు ఏర్పాట్లుచేశారు.

ఆహారధాన్యాలను సరవరాచేయలేని ప్రభుత్వము అధికారములో వుండేందుకు మరల ప్రజల అంగీకారమును పొందవలసి వుంటుందని శ్రీ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో చెప్పారు.

నాగపూర్ పోలీసులకు విద్యార్థులకు ఘర్షణ

మొత్తం 85 మందికి గాయాలు: విద్యార్థుల ఆందోళన విరమణ

నాగపూర్, సెప్టెంబరు 26: ఇక్కడి సైన్సు కళాశాల ముందు పోలీసులకు, విద్యార్థులకు మధ్య జరిగిన పోరాటంలో 45 మంది పోలీసులు, 40 మంది విద్యార్థులు గాయపడ్డారు.

ట్యూషన్‌ఫీజు హెచ్చించినందుకు నిరసనగా ప్రదర్శనలో జరపటానికి కళాశాల ఆవరణలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులను పోలీసులు అటకాయించినప్పుడు ఘర్షణ చెలరేగింది.

క్షతగాత్రులలో నలుగురు పోలీసు ఉద్యోగులుగూడా ఉన్నారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ సి. పి. దేష్ విద్యార్థుల కోర్కెలవిషయంలో కొన్ని హామీలు యిచ్చిన కారణంగా కళాశాల విద్యార్థులు. మూడు రోజులుగా సాగిస్తున్న ఆందోళనను, నిరాహారదీక్షను విరమించారు.

బెంగాల్‌లో ప్రతిపక్ష నాయకుల విడుదల

కలకత్తా, సెప్టెంబరు 26:—నిన్న హర్తాల్ సందర్భంలో అరెస్టుచేసిన ప్రతిపక్ష నాయకులను, కార్మికులను మొత్తం 118 మందిని విడుదల చేయవలసిందిగా ఉత్తర్వు చేసినట్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ఇవాళ చెప్పారు.

అరెస్టయిన నాయకులలో 16 మంది శాసనసభ్యులు ఉన్నారు. పౌనూనాద్‌బోస్, (ఫార్వర్డ్ బ్లాక్) అనుర్‌బోస్ (ఫార్వర్డ్ బ్లాక్ మార్క్సిస్ట్) లను గతరాత్రి విడిచిపెట్టారు.

సైనికదళములో శాశ్వత రెగ్యులర్ కమిషన్

ఇరువదియవ గ్రాడ్యుయేట్స్ కోర్సు, జనవరి 1965-ఇండియన్ మిలిటరీ ఎకాడమీ, డెహ్రాడూన్

ఇంజనీర్స్, సిగ్నల్స్, ఎలెక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజనీర్స్ కోర్‌లలోను, ఆర్మీ ఎడ్యుకేషన్ కోర్, ఆర్మీ సర్వీస్ కోర్ (ఫుడ్ ఇన్‌స్పెక్షన్ అర్గనైజేషన్) లలోను శాశ్వత రెగ్యులర్ కమిషనుకై 1965 జనవరినుండి ప్రారంభమయ్యే కోర్సులో ప్రవేశమునకై భారత పౌరులైన పురుషులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వయఃపరిమితులు

(ఎ) ఇంజనీర్స్/సిగ్నల్స్/ఎమ్ఇ/ఎఎస్ (ఫుడ్ ఇన్‌స్పెక్షన్ అర్గనైజేషన్) లకు అభ్యర్థులు 1938 జనవరి 2వ తారీఖునకు ముందుగాని, 1945 జనవరి 1 వ తేదీకి తరువాతగాని జన్మించినవారై వుండరాదు.

(బి) ఎఎసికి అభ్యర్థులు 1938జనవరి 2వ తేదీకి ముందుగాని, 1942జనవరి 1వ తేదీకి తరువాతగాని జన్మించినవారై వుండరాదు.

కనీస విద్యార్హతలు

(ఎ) ఇంజనీర్స్/సిగ్నల్స్/ఇఎమ్ఇ:

(a) ఏసిసిఎట్ మెంబర్‌షిప్ పరీక్షలో 'ఎ', 'బి' సెక్షనులలో ఉత్తీర్ణులైనట్లుగా ఎక్జెంప్షన్ పొందిన, ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) వారిచే పరిగణింపబడిన సివిల్, ఎలెక్ట్రికల్, మెకానికల్ లేక టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగులో డిగ్రీ లేక డిప్లొమా పొందివుండాలి; లేక (b) కేంద్ర ప్రభుత్వములో ఉన్నత పదవుల

కడపలో ఆహార ధాన్యాలకు కటకట

---ముఖ్యమంత్రికి అవసర విజ్ఞప్తి

కడప, సెప్టెంబరు26: కడప జిల్లాలో, ముఖ్యంగా కడప పట్టణంలో ఆహార పరిస్థితి "అతిక్లిష్టంగా" తయారైనదనీ, ప్రజలు భయపడుతున్నారని తెలుస్తున్నది.

బియ్యం టోకు వ్యాపారులు తమ అంగళ్లను మూసివేసిన వలిలంగా చిల్లర అంగళ్లలోని నిల్వలు అయిపోయి బియ్యం ధరలు హఠాత్తుగా విపరీతంగా పెరిగాయనీ తెలుస్తున్నది.

కడప పట్టణములో బియ్యం ధరలు మద్రాసు వడి 1 కి రు 1-50, రూపాయి 9 అణాలుగా వున్నాయి. రేట్లరు నిర్ణయించిన ధరకంటే ఎక్కువ ధరకు చక్కెర అమ్ముతున్నట్లు తెలుస్తున్నది.

గుంతకల్లులోనికేంద్ర గిడ్డంగినుండి 336 టన్నుల బియ్యం తెప్పించడానికి రేట్లరు ఏర్పాట్లు చేశారని, ఆ బియ్యాన్ని విక్రయానికి విడుదలచేయడమవుతుందని తెలుస్తున్నది.

అవసర ఆహార వస్తువులను సబ్సిడీరేట్లకు సరఫరా చేసేందుకు ఏర్పాటు చేయవలసిందిగా ప్రార్థిస్తూ, 'అల్ పర్పోస్ అసోసియేషన్' కన్వీనర్ ముఖ్యమంత్రికి అవసర విజ్ఞప్తి చేశారు. వాడకం వస్తువుల ధరలన్నీ, విపరీతంగా పెరిపోయాయనీ, బీద ప్రజలకు, నిర్ణీత ఆదాయవర్గాల వారికి యీ ధరలు అందుబాటులో లేవనీ, ఎస్.జి.వో.లు, పంచాయతీ రాజ్ ఉద్యోగులు, 4 వ తరగతి ఉద్యోగులు, మున్సిపల్ ఉద్యోగులు, టీచర్లు మొదలైనవారు విరాశాపరులై వున్నారనీ, అహార పదార్థాలకొఱత పరిస్థితిని బ్లాక్ మార్కెట్ వ్యాపారులు ఆసరాగా తీసుకుంటున్నారనీ, ముఖ్యమంత్రికి పంపిన 'విజ్ఞాపన'లో పేర్కొనడమైనది.

గత ఆదివారంనాడు కడపజిల్లా యువజన కాంగ్రెసువారు శ్రీ బాలయ్య అధ్యక్షతన సమావేశమై, కడప పట్టణములో వార్డుకు ఒకటి చొప్పున చౌక దుకాణాలను ఏర్పాటు చేయవలసిందిగాను, తద్వారా పేద ప్రజలకు సహాయపడవలసిందిగాను, తద్వారా పేద ప్రజలకు సహాయపడవలసిందిగాను ప్రభుత్వాధికారులకు విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

కడపనట్టణంలోని పత్రికా విలేకరులు మొన్న సమావేశమై, గవర్నమెంట్ కో-ఆపరేటివ్ ఎంప్లాయీస్ స్టోర్స్ తాలూకు విల్వలనుండి ఆహార ధాన్యాలను, తదితర అవసరవస్తువులను తమకు సరఫరా చేసే ఏర్పాట్లు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

కడపలో ఆహారధాన్యాలు దొరడకంలేదని, బియ్యం దొరకడం చాలా కటకటగా వుందనీ తెలుస్తూన్నది.

తోటిపనివారి సమ్మె

రాజంపేట, సెప్టెంబర్ 25: రాజంపేట పంచాయతీ తాలూకు తోటిపనివారు గత మంగళవారంనుండి సమ్మెచేస్తున్నారు. పంచాయతీవారు, డిప్యూటీ రేట్లరు ఎంతచెప్పి నమ్మ తోటిపనివారు సమ్మె విరమించలేదు. పట్టణమంతా కనువుతో నిండివున్నది. ఇతర చోట్లనుండి పాకీపనివారిని రప్పించుటకు ప్రయత్నిస్తున్నారు.

తమకు రావలసిన బకాయిలను చెల్లించనందున సమ్మెసేశామని తోటిపనివారంటున్నారు. (స్వ. వి.)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: రాజ్యాలగంలోని కాశ్మీర్‌కు సంబంధించిన 370 అధికరణాన్ని తొలగించవలసిందిగా కోరుతూ శ్రీ ప్రకాశ్ వీరశాస్త్రి లోక్‌సభలో ప్రతిపాదించిన అనధికారపు బిల్లు పై చర్చ వాయిదా పడింది.

పాలకొల్లులో అల్లూరి వర్ధంతి

పెక్కుమంది ప్రముఖుల జోహార్లు

పాలకొల్లు, సెప్టెంబరు 23: కీర్తిశేషులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారి పేరుమీద నరసాపురంలో కాంగ్రెసు కార్యాలయం, పాలకొల్లులో వెండినిగ్రహం నెలకొల్పబడుచున్నట్టు శాసనసభ్యుడు శ్రీ వరకాల శేషారావుగారు అల్లూరి ప్రథమ వర్ధంతి సభలో ప్రకటించారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పరిషత్ హాయర్ సెకండరీ పాఠశాల ప్రాంగణంలో శ్రీ విజయనరసింహరాజు అధ్యక్షతను ఈ వర్ధంతి సభలు జరిగాయి. అల్లూరి తైలవర్ణచిత్రానికి పెక్కుమంది పుష్పమాలలు వేశారు. అల్లూరి లన్నివిజయోత్సవం సందర్భంలో కేంద్రమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు చేసిన ప్రసంగం టేపు రికార్డును ఈ సందర్భంలో వినిపించారు. పాకగు గ్రామాలనుంచి వచ్చినవారు కూడా ఈ సభలో పాల్గొన్నారు.

శ్రీ నరసింహరాజుగారు ప్రసంగిస్తూ, అల్లూరి ప్రజాసేవలో ఆరోగ్యాన్ని తుదకు ప్రాణాన్ని కోల్పోయారనీ, ఆయనకు శాశ్వత స్మారకచిహ్నం ఏర్పాటుచేయాలని కోరారు. కవిరాజు శ్రీ దండు రామరాజు తాము రచించిన అమరజీవి శ్రీ అల్లూరి అనే ఖండకావ్యాన్ని చదివారు. శ్రీ ముదిగంటి జగన్నాథశాస్త్రిగారు ప్రసంగిస్తూ యువకులకు శ్రీ అల్లూరి మార్గదర్శకులని అన్నారు. శ్రీ గాదిరాజు జగన్నాథరాజుగారు స్మారకచిహ్నం ఏర్పాటుకు ఒక కమిటీని నియమించాలని సూచించారు. శ్రీ ఎర్రమిల్లి నరసింహారావుగారు అల్లూరి వ్యక్తిత్వాన్ని వివరించారు. నరసాపురం కళాశాల విద్యార్థిసంఘం కార్యదర్శి శ్రీ అవారి మాట్లాడుతూ నదీజలాల వివాదంలో శ్రీ అల్లూరి నిర్వహించిన పాత్ర చిరస్మరణీయమన్నారు. శ్రీ పాట్లూరి సుందరం ప్రసంగిస్తూ, శ్రీ అల్లూరిలేనిలోటు ఈనాడు అందరికీ కనిపిస్తున్నదన్నారు. శ్రీ గోపరాజు వెంకటానందం, శ్రీ కాట్రాలపల్లి సుబ్బారావు ప్రసంగించినతర్వాత జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ కనకరాజు ప్రసంగిస్తూ, శ్రీ అల్లూరి స్వశక్తివల్ల పైకివచ్చిన నాయకుడన్నారు. అల్లూరి బాల్యస్నేహితుడు శ్రీ గొట్టముక్కల రామచంద్రరాజు మాట్లాడుతూ రాజకీయాలలో శ్రీ అల్లూరి సాపత్యం చేసినవారు ఆయనను మరచిపోలేరన్నారు. శ్రీ సీతారామరాజు తర్వాత అంతప్రసిద్ధిగన్న వ్యక్తి అల్లూరి అన్నారు. శ్రీ వానిలాల గోపాలకృష్ణయ్య (ఎం. ఎల్. ఏ.) మాట్లాడుతూ అల్లూరి లక్ష్యాల కార్యవాదిని, నదీజలాల వివాదంలో ఆంధ్రుల హక్కులను, ప్రతిష్ఠను ఆయన కాపాడారని చెప్పారు. శాసనసభ్యుడు శ్రీ మూర్తిరాజు ప్రసంగిస్తూ, కుం, పుత త్వాలకు అల్లూరి ఆదర్శుడని అన్నారు. శ్రీ శేషావతారంగారు వందనసమర్పణచేస్తూ, అల్లూరి సహచరులు జిల్లానాయకత్వాన్ని చేబట్టినందున ఆయన ఆత్మకు శాంతి కలుగుతుందన్నారు. శ్రీ ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్, శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, రుద్రరాజు రామలింగరాజు, శ్రీ జి. రంగరాజు ప్రభృతులుకూడ ఈ సభలో పాల్గొన్నారు. (స్వ. వి.)

శ్రీ తిమ్మారెడ్డి పర్యటన

హైదరాబాద్, సెప్టెం 26: ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి 4 వ తేదీన మెదక్‌జిల్లాలో పర్యటిస్తారు.

శ్రీ రెడ్డి 6 వ తేదీన బయలుదేరి రాజమండ్రి వెడతారు. 7, 8 తేదీలలో ఆ ప్రాంతాల పర్యటిస్తారు.

శ్రీ జలగం కొండలరావు

ఖమ్మంజిల్లాపరిషత్తు అధ్యక్షులుగా ఎన్నికైనారు.

తూర్పు గోదావరిలో వెనకబడిన ప్రాంతాలు

జిల్లాపరిషత్తు కొత్త అధ్యక్షుని హామీ

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, సెప్టెంబరు 20: తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు అధ్యక్షునిగా ఎన్నికైన మంత్రి శ్రీ తోట రామస్వామిగారి ఆశీర్వచనాలతో ఏకగ్రీవంగా జరిగిందని కొత్త అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ ఎస్.బి.పి.బి.కె. సత్యనారాయణ దంపులు వీరవరం, దామిరెడ్డిపల్లి పాలెలు రాజానగరం సమితి అధ్యక్షులు శ్రీ ముప్పిడి రాజారావు గార్లు తనకు ఉపాధ్యక్షులు కందుకూరి సూర్యనారాయణ గార్లకు చేసిన సన్మాన సభలో వివరించారు.

శాసన సభ్యులు శ్రీ కాపుడు వీరన్న ఈ సభకధ్యక్షత వహించారు. జిల్లా పరిషదధ్యక్ష ఉపాధ్యక్షులు దామిరెడ్డి పల్లి గ్రామ పెరిమేర్లకు రాగానే బాణసంచా ప్రేలుతలతో స్వాగతమిచ్చారు.

రాజమండ్రి తాలూకా పెద్దలు శ్రీ తమ్మన వీరాస్వామి, శ్రీ కోర్పు తమ్మయ్య (కోరుకొండ సమితి అధ్యక్షులు) శ్రీ బిట్రగుంట సుబ్బారావు (శాసన సభ్యులు) శ్రీ మంగిరాజు బాబ్రోశులు (రాజమండ్రి), శ్రీ పి. రామచంద్రరావు (శ్రీ కృష్ణ పట్టం) ప్రభృతులు ప్రసంగిస్తూ రాజమండ్రి జిల్లాలో గోదావరి ప్రక్కనే ఉండి కూడా చాలా వెనకబడి అభివృద్ధి లేక యున్న గ్రామాల అవసరాలకు తీర్చి, పురోగమింపజేయడానికి కొత్త అధ్యక్షఉపాధ్యక్షులు ప్రయత్నింపగలరని విశ్వాసం వెలిబుచ్చారు. శ్రీ ఆచార్యులు గారు వేదోక్త ఆశీర్వచనాలిచ్చి, తాము ప్రత్యేకంగా ఈ సందర్భం కొరకు రచించిన పద్యరత్నాలు చదివారు.

శ్రీ ముద్రగడ భీమరాజు (రాజానగరం సమితి అధ్యక్షులు) శ్రీ రెడ్లపెంకటరాణయ్యదొర (వీరవరం సర్పంచి) ఇంకా చుట్టుప్రక్కల గ్రామాల పంచాయతీ అధ్యక్షులూ, జిల్లా పరిషదధ్యక్ష ఉపాధ్యక్షులను పూలహారాలతో నింపారు.

శ్రీ ముద్రగడ భీమరాజు శ్రీ సత్యనారాయణరావుకు సూటాన వస్త్రములిచ్చి సత్కరించారు.

శ్రీ కందుకూరి సూర్యనారాయణ (ఉపాధ్యక్షులు) ప్రత్యుత్తరమిస్తూ వయసున చాలా పిన్నవాడైన ఆనకు జిల్లా పరిషత్తు ఉపాధ్యక్ష పదవిని పాటిలేకుండా ఇప్పించి జిల్లా పెద్దలకూ— పరిషదధ్యక్షులకూ, సభ్యులకూ కృతజ్ఞత తెల్పారు. తాము సర్వవిధాలా అధ్యక్షులతో సహకరించి కృషిచేస్తూ వారినుండి ప్రజాపనుల కార్యక్రమాల నిర్వహణలో అనుభవం గ్రహించగలనన్నారు.

అధ్యక్షులు (శ్రీ సత్యనారాయణ రావు) ప్రసంగిస్తూ తాము జిల్లా పరిషదధ్యక్షులగుటకు ముఖ్యంగా శ్రీ కాండ్రు వీరన్న శ్రీ ముప్పిడగడ భీమరాజు శ్రీ కోర్పు తమ్మయ్య అవిరామ కృషే కారణమన్నారు. గౌరవనీయులు శ్రీ తోట రామస్వామిగారి ఆశీర్వచనంతో ఎలమరికలు లేకుండా ఏకగ్రీవంగా జరిగిందన్నారు. పెద్దలు శ్రీ రుద్రరాజు రామలింగరాజు గుడి మూలలో ఏర్పరచిన జిల్లా సమావేశము శ్రీ మంతేన వెంకట సూర్య సుబ్బరాజు సహకారం ప్రశంసించారు. జిల్లాలో ఏ ప్రాంతానికైనా పరిషత్తు ద్వారా జరగవలసిన పనులు తమకు సూచిస్తే తాము సాధ్యమైనంత త్వరలో అవి చేయించ ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. కులమత వర్గ వివక్షణ లేకుండా అందరికీ తాము అందుబాటులో ఉండగలమని ప్రకటించారు.

శ్రీ రామచంద్ర రావు వందన సమర్పణ చేశారు. తదనంతరం శ్రీ ముద్రగడ భీమరాజు భవనంలో విందు జరిగింది. రామచంద్రపురం తాలూకా ప్రముఖులు శ్రీ ముద్రగడ వెంకటస్వామినాయుడు (ద్రాక్షారామ), శ్రీ చిక్కిన వెంకటరాయుణం (వేడవరం) శ్రీ దొలుగూరివెంకటరెడ్డి (ఆనవర్తి) శ్రీ లదివల్లి నాగేశ్వరరావు— శ్రీ పుదూరి శివరామకృష్ణయ్య (రాజమండ్రి) ప్రభృతులు పలువురి సన్మానంలో పాల్గొన్నారు.

ఏలేరుప్రాజెక్టు అమలుకు అడ్వాన్సుగా అభివృద్ధి పన్ను

చెల్లిస్తామనే హామీ యివ్వాలన్న మంత్రి శ్రీ ఏ. సి. షరతుకు రైతుల సమ్ముఖత

కాకినాడ, సెప్టెంబర్ 24: ఏలేరు ప్రాజెక్టు పథకాన్ని వెంటనే అమలులోకి తెచ్చుకోవటానికి రైతులు తమసంతకాలతో అడ్వాన్సుగా అభివృద్ధి పన్ను చెల్లిస్తామనే హామీ ఇవ్వాలని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి మొన్న పెద్దాపురం ముప్పనవారి సినిమాహాలులో జరిగిన రైతుల సమావేశంలో నొక్కివక్కాణించారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సహకారశాఖామంత్రి శ్రీ తోట రామస్వామి మాట్లాడుతూ, ప్రజలు డబ్బు యిస్తేగాని ఏలేరు రిజర్వాయరుపని సిద్ధం కాదన్నారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రాజా వి. వి. కృష్ణారావు (ఎం. ఎల్. ఎ.), శ్రీ చెఱుకువాడ వెంకటరత్నం, శ్రీ సిద్ధా ముత్యాలరావు (ఎం. ఎల్. ఎ.), శ్రీ అక్కిండి బుచ్చిరాజు, శ్రీ రావు భావనరావు (ఎం. ఎల్. ఏ.) గార్లు మాట్లాడుతూ, ప్రభుత్వ కోరికను మన్నించి అభివృద్ధిపన్ను చెల్లించడానికి రైతులు సుముఖంగా వున్నారని చెప్పారు.

కాకినాడ, పిఠాపురం, పెద్దాపురం, ప్రత్తిపాడు, తుని తాలూకాలలో 104 గ్రామాలు ఏలేరు ప్రాజెక్టుక్రిందకు వస్తాయంటూ, అలస్యం చేయకుండా ప్రాజెక్టు నిర్మాణాన్ని జరిపించాలని శ్రీ రావుభావనరావు కోరారు.

ఈ ప్రాంతములో 30 వేల ఎకరాల భూమి చెఱువులక్రింద సాగులో వున్నదనీ, ఆ చెఱువుల మరమత్తులు వెంటనే చేయిస్తే అధికతంగా ప్రభుత్వానికి వెంటనే కోటి రూపాయలు ఆదాయం రాగలదనీ శ్రీ బుచ్చిరాజు అన్నారు. ముంపుకులోనయ్యే భూమి లభ్యసాటిగా మారగలదనీ, మంచినీటి ఎద్దడి తగ్గి గ్రామాలకు సరుపడుము కలుగునని అడ్వాన్సు చెప్పారు.

పెద్దాపురం సర్పంచుల సంఘం తరపున ఉపాధ్యక్షుడు శ్రీ తిరువేంకటాచార్యులు మంత్రులకు సన్మానపత్రాలు సమర్పించారు. యువజన కాంగ్రెసు, మండల కాంగ్రెసు తరపునకూడా మంత్రులకు సన్మానపత్రాలు సమర్పించబడినవి.

ఏలేరు ప్రాజెక్టు మూలంగా లభించాల్సిన రైతులపై వేయు అభివృద్ధిపన్ను అందరికీ అనువుగా వుండేవాగున నిర్ణయించాలనీ, చిన్న రైతులకు మినహాయింపు సౌకర్యాలు కలుగజేయాలనీ, గోదావరిపై బరాజ్ నిర్మించాలనీ, విపరీతంగా పెరిగిపోతున్న ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టాలనీ సన్మాన పత్రాలలో కోరడమైనది.

యల్లవరం, రంపచోడవరం తాలూకాలలో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను గురించి శ్రీ చోడి మల్లికార్జున (ఎం. ఎల్. ఏ.) శ్రీ కారపు సుబ్బారావుగార్లు మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డికి విజ్ఞాపనపత్రాలు సమర్పించారు, మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి యీ విజ్ఞాపనపత్రాలకు సమాధానమిస్తూ, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కొన్ని మంజూరయ్యాయనీ, మిగతావాటి విషయం వచ్చే లిస్తామనీ చెప్పారు.

నాంపల్లిలో బాలికహత్య

హైదరాబాద్, సెప్టెంబరు 26: నాంపల్లిలో దర్గా యూసఫ్‌షేక్‌కు ఎదురుగా నిన్న ఉదయం సిరూ అనే బాలిక పిడిచే చంపబడింది. ఆమెను పిడిచిన నేరస్థుడు పరారి అయినాడు. గృహ చ్ఛిద్రము ఈ హత్యకు కారణమని గానబడ్డని భావిస్తున్నారు. నగర పోలీసు కేంద్ర నేర విభాగమువారు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ మామిలా కందుకూరి అంబికానాథ పద్మప్రసాదరావు మృతి

ఏలూరు, సెప్టెంబరు 21: సుప్రసిద్ధ నటులు, నాటక కళా పోషకులు శ్రీ కందుకూరి అంబికానాథపద్మప్రసాదరావుగారు గత రాత్రి 11—30 గంటలకు తమ 81వ ఏట శివసాయుజ్యము చెందిరి. శ్రీ ప్రసాదరావుగారు తమ నాటక కళా పోషకు 1900 సంవత్సరములలో ప్రారంభించిరి. జనాడే ఏలూరులో "భారతీసభ" అను నాటక సమాజమును స్థాపించి ఔత్సాహిక నటులలో 'వేణి సంహారము' మొదలైన నాటకములు ప్రదర్శించారు. తరువాతను 1920 ప్రాంతంలో ది గ్రేట్ ఇండియన్ థియేటర్ అను నాటక సమాజమును స్థాపించి ప్రసిద్ధ నటులు కీ.శే. ముంజులూరు కృష్ణారావు, బుర్రా రాఘవాచారి మొదలైనవారితో కలసి పాండవ నాటకములు, చింతామణి, కృష్ణాభారణము ప్రభాకరుడ్రీయము మొదలైన నాటక ప్రదర్శనములు ఆంధ్రదేశమంతటా మూలలా ఇచ్చారు. వీరి ప్రతాపరుద్రీయము నాటక ప్రదర్శనము ఆ రోజులలో అద్వితీయమగు మన్నన పొందినది. అందు వీరు ధరించిన వాకలి పేరిగాని పాత్ర నాటకకర్త కీ.శే. మహామహోపాధ్యాయ వేదం వేంకటరాయశాస్త్రిగారి ప్రత్యేక ప్రశంస పొందినది. పృథ్వీరాజ్యము పైనబడినను శ్రీ అంబయ్యగారు తన వెలుగుటి ఉత్సాహముతోనే నాటక ప్రదర్శనము చేయవలెనను సంకల్పము చివరిదశవరకు వీడలేదు. (స్వ.వి.)

శ్రీ జి. నరసింహం మృతి

విశాఖపట్టణం, సెప్టెంబరు 21: ఆంధ్ర విశ్వకళాపరిషత్తు అసిస్టెంటు రిజిస్ట్రారు శ్రీ గుంటూరి నరసింహంగారు ఈ వారం మధ్యప్రదేశం గుండెపోటువల్ల మరణించారు. విశ్వకళాపరిషత్తు స్థాపించినప్పటి నుంచీ పనిచేసి సంవత్సరం క్రితం రిటైర్ అయినారు. కార్యనిర్వహణలో అన్నివిధాలా నిపుణులుగా ప్రసిద్ధులైనారు. (స్వ. వి)

బళ్లారి రాఘవస్మారక నాటకపోటీల ఫలితాలు

బళ్లారి, సెప్టెంబరు 21: ఇక్కడి ఆంధ్ర కళాసమితివారు ఈనెల 6 నుండి 12 వ తేదీ వరకు బళ్లారి రాఘవ స్మారక నాటక, నాటిక, ఏకపాత్రాభినయ పోటీలను జరిపారు. 6 వ తేదీన శ్రీమతి రాజసులోచన, 7 వ తేదీన శ్రీ గుమ్మడి వేంకటేశ్వరరావు, 8 వ తేదీన శ్రీ ఎస్. శంకరరెడ్డి, 9 వ తేదీన శ్రీ శ్రీ, 12 వ తేదీ కుమారి జమున ఈ పోటీ కార్యక్రమాలకు అధ్యక్షత వహించారు. 13 వ తేదీనాటి కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ అక్కినేని నాగేశ్వరరావు పోటీలలో గెలుపొందిన వారికి క్రింది బహుమతులను పంచిపెట్టారు.

బహుమతుల వివరములు

ఉత్తమ నాటకము: రు. 251. రోలింగ్ షీల్డు: రైల్వే ఇన్స్టిట్యూట్ కళాసమితి, రాయచూరువారి "కప్పటి".

రెండవ బహుమతి: కప్పు: లలిత కళా సమాజ్య, గుంతకల్లువారి "దొంగ వీరుడు".

ఉత్తమ నటుడు: సువర్ణ పతకము. కప్పులు నాటకములో శ్రీ వెంకటేశ్వరరావు, రాయచూరు.

2 వ ఉత్తమ నటుడు: కప్పు. రాణా ప్రతాప్‌లో శ్రీ మండ్యాల శ్రీనివాసులు, ప్రొద్దుటూరు.

ఉత్తమ నటి: సువర్ణ పతకము. కప్పులు నాటకములో కుమారి కె. సరోజ.

ఉత్తమ రచయిత: రు. 51. కప్పులు నాటకము రచయిత శ్రీ ఆచార్య ఆత్రేయ.

ఉత్తమ రంగాలంకరణ: కప్పు. లలిత కళా సమాజ్య గుంతకల్లువారి "దొంగవీరుడు"

ఉత్తమ హాస్య నటుడు: కప్పు. దొంగ వీరుడు నాటకములో శ్రీ వి. ప్రసాద్.

కన్వోల్షన్ బహుమతి: నాటకమునకు కప్పు. నవ్యకళాపరిషత్ వేంపల్లి వ. గోదావరి జిల్లావారి "దొంగవీరుడు."

తెలుగువాటిలో ఉత్తమనాటకరు. 116 రోలింగ్ షీల్డు: రాయా అమెచ్యూర్స్ గుంతకల్లువారి "పరోధి కర్ణ."

రెండవ బహుమతి: కప్పు. శారద నాటక కళాసంఘం, గుంతకల్లువారి "పరాజితులు"

ఉత్తమ నటుడు: కప్పు. మహారథికర్ణలో "బలరామ" గుంతకల్లు.

ఉత్తమ నటి: కప్పు. పరాజితులు నాటికలో కుమారి లక్ష్మీదేవి.

ఉత్తమ రచన: రు. 25. కర్తవ్యము నాటక రచయిత శ్రీ జి. శీతారామశర్మ.

ఉత్తమ రంగాలంకరణ: కప్పు. లలిత కళా సమాజ్య గుంతకల్లువారి "పరాజితులు"

ఉత్తమ హాస్య నటుడు: కప్పు. మొండి ఘటాలు నాటికలో శ్రీ వి. చెన్నకేశవులు.

కన్సోలేషన్ బహుమతి: కప్పు. అమరత్యాగి నాటికలో తిమ్మరుసుగా నటించిన శ్రీ ఎన్. వి. ఎస్. శర్మ.

కన్నడ నాటికలు: ఉత్తమ నాటిక: రు. 51. రోలింగ్ షీల్డు. కర్ణాటకసంఘ గుంతకల్లువారి "ఒక పక్షి"

రెండవ బహుమతి: కప్పు. బి. ఆర్. టి. కానీ పియోగ్‌వారి "సౌభాగ్య"

ఉత్తమ నటుడు: కప్పు. "ఒక పక్షి" నాటికలో శ్రీ కె. ఎ. ఎల్. శాస్త్రి.

ఉత్తమ నటి: కప్పు. "ఒక పక్షి" నాటికలో కుమారి లక్ష్మీకాంతం.

ఉత్తమ రచన: రు. 15. "ఒక పక్షి" నాటిక రచయిత శ్రీ సుందన్న.

ఉత్తమ రంగాలంకరణ: కప్పు. "ఒక పక్షి" నాటిక ప్రదర్శించిన కర్ణాటక సంఘం, గుంతకల్లు.

ఉత్తమ హాస్య నటుడు: కప్పు. 'హుచ్చా హుచ్చు" లో శ్రీ కె. హెచ్. స్వామి.

కర్ణుని ఏకపాత్రాభినయము: మొదటి బహుమతి: సువర్ణ పతకము. శ్రీ మండ్యా శ్రీనివాసులు, ప్రొద్దుటూరు.

రెండవ బహుమతి: కప్పు. శ్రీ టి. వాసిరాజశెట్టి, బళ్లారి.

మూడవ బహుమతి: కప్పు. శ్రీ ఎ. వి. నారాయణ, గుంతకల్లు.

ఆంధ్ర కళాసమితివారు జరుపబోవు పోటీ కార్యక్రమములలో ఉత్తమ నటులికి తన పేరట రోలింగ్ షీల్డు బహూకరించబోతున్నామని శ్రీ అక్కినేని నాగేశ్వరరావు చెప్పారు. ఈనెల 5 వ తేదీన ఇక్కడ శ్రీమతి రాజసులోచన తమ బృందము (పుష్పాంజలి నృత్య కళాకేంద్రము, మద్రాసు) వారిచే 'భామా కలాపము'ను ప్రదర్శించారు. స్థానిక ప్రముఖులు శ్రీ సి. పి. బసవనగౌడు రు. 116 లు బహుమతి ఇవ్వగా శ్రీమతి రాజసులోచన ఆ మొత్తమును ఆంధ్ర కళాసమితి అధ్యక్షునికి అందజేసి, తన పేరట ఉత్తమ నటులకు బహుమతి ఇవ్వవలసిందిగా కోరారు.

గుడివాడలో కలరా

17 మంది మృతి

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, సెప్టెంబర్ 25: ఈనెల 1 వ తేదీనుండి యింతవరకు కలరా రోగులుగా భావించబడిన 102 మందికి చికిత్స చేయడమైనదనీ, అయితే వారిలో 17 మంది చనిపోయారనీ, ఆ రోగుల లక్షణాలన్నీ కలరావ్యాధి లక్షణాలేనని స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ 'ఆంధ్రపత్రిక' విలేకరికి చెప్పారు.

చికిత్సపొందిన 102 మందిలో 9 మంది మాత్రము గ్రామీణ ప్రాంతాలకు చెందినవారనీ, తక్కినవారిలో ఎక్కువమంది గుడివాడ పట్టణంలోని 15, 17, 18 వార్డులకు చెందినవారనీ ఆయన చెప్పారు.

స్పష్టంగా కలరా లక్షణాలున్న రోగులకు 25 మందికి డా. టి. వెంకటేశ్వరరావు, ఇద్దరికి డా. టి. ఎల్. పెరుమాళ్లు చికిత్స చేసినట్లు వారు చెప్పారు.

కలరావ్యాధి వున్నట్లు అనుమానించబడుతున్న గుడివాడ పట్టణంలోని ప్రాంతాలను, చుట్టుప్రక్కల గ్రామాలను ప్రజారోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టరు డా. శర్మ సందర్శించారు. ఆయనవెంట బిల్లా ఆరోగ్య శాఖాధికారి డా. జి. వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఆరోగ్యశాఖాధికారి డా. పి. గోపాలరాజు, ప్రజారోగ్యశాఖ సిబ్బంది వున్నారు.

గుడివాడ పట్టణంలో 63 మందికి వ్యాధి కాగా 15 మంది మరణించారనీ, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 52 మందికి వ్యాధిసోకగా 20 మంది మాత్రమే చనిపోయారనీ, వీరికి సోకిన వ్యాధి ఏమిటో తెలుసుకునేందుకు జరిపించిన పరీక్షలో ఆ వ్యాధి కలరా కాదని తేలిందనీ, వ్యాధి ఎలాంటిదైనప్పటికీ రోగులకు చే సేచికిత్సే జరుగుతుందనీ ప్రజారోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టరు చెప్పారు.

కలరావ్యాధి వున్నట్లు చెప్పబడుతున్న వార్డులలో ప్రతియింటికీవెళ్లి 'క్లోరిన్' వస్త్రాలపిందిగాకు, చెఱువులలోను, బావులలోను క్లోరిన్ కలుపవలసిందిగను మున్సిపల్ ఆరోగ్యశాఖాధికారికి, ఆయన సిబ్బందికి ప్రజారోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టరు ఆదేశించారు.

గుడివాడ జనాభా సుమారు 44 వేలు. ఇంతవరకు మున్సిపల్ ఆరోగ్యశాఖ సిబ్బంది 62.32 మందికి టీకాలు వేశారు.

మంగళగిరికి మంచినీటి సౌకర్యం

మంత్రి హామీ

మంగళగిరి, సెప్టెం 19: మంగళగిరి ప్రజలకు మంచి నీటి సౌకర్యాన్ని కల్పించ కాన్నిబ్బుక తెరవేర్చుతానని మంత్రి శ్రీ ఎం.ఎస్. లక్ష్మీ నరసయ్య హామీ ఇచ్చారు. అలుటి నందుకుగాను ప్రజలు విరాళాలు కూడా ఇవ్వవలసి ఉంటుందని ఆయన అన్నారు.

ఈ నెల 8 వ తేదీన పంచాయతీ బోర్డు వారి స్వాగత వక్తానికి సమాధానమిస్తూ మంత్రిగారు పైవిధంగా హామీ ఇచ్చారు. మంగళగిరి పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ ఉడతా వీరాస్వామి మంత్రిగార్కి స్వాగతం పలికి, స్వాగతవక్తాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో, సభాధ్యక్షులు శ్రీ దామర్ల రమాకాంతరావు, శ్రీ ప్రగడ కోటయ్యగార్లు కూడ మాట్లాడారు. శ్రీ ఉడతా వీరాస్వామి వందన సమర్పణ చేశారు. అనంతరం శ్రీ వీరాస్వామి మంత్రిగార్కి కాంగ్రెసు ప్రముఖ నాయకులకు విందు చేశారు.

రాష్ట్రీ ఆయుర్వేద మహా మండలి సభ

కొయ్యలగూడెం, సెప్టె. 18: ఇటవల ఏలూరు అంజమూన్ థియేటర్ హాలులో శ్రీ పి.టి.వి. రామానుజస్వామి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహా మండలి సభ జరిగినది. శ్రీ పి. గరరయ్య పంతులు ప్రార్థన చేశారు. శ్రీయుతులు మల్లెల గోపినాథ శాస్త్రి, కవిరాజమోహన్, తానింకి వెంకటరత్నం, ప్రకాశ చంద్రతిలపతి, పి.బి. రంగనాయకులు ప్రభృతులు ఆయుర్వేద పరీక్షలు పరీక్షలు గురించి ఆయుర్వేద మండలుల అభివృద్ధిని గురించి ఉపన్యసించారు. శ్రీ పి. వెంకటాచార్యులు తేనీటి విందు చేశారు.

రామేశ్వరం పాఠశాల

రాజోలు, సెప్టెంబరు 14: రామేశ్వరం గ్రామములో పదిషత్ ఉన్నత పాఠశాల భవనమునకు మంత్రి శ్రీ తోటరామస్వామి ఈ నెల 13 న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భములో జరిగిన బహిరంగ సభకు శ్రీ రుద్రరాజు రామలింగరాజు అధ్యక్షత వహించారు. శాసన సభ్యులు శ్రీ దంటు భాస్కరరావు సభకును అవిస్కరించారు. పాఠశాల సంఘ అధ్యక్షులు శ్రీ బళ్ల శ్రీరాములు సన్మాన పత్రములను సమర్పించారు. ప్రధానోపాధ్యాయులు వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

ఆర్షసంస్కృతి సదస్సు పథకం

తిరుపతిదేవస్థానంవారికి కమీషనర్ తాఖీదు

తిరుపతి, సెప్టెం 24: ఆర్ష సంస్కృతి సదస్సు పథకంలోలూకు వివిధ కార్యక్రమాలలో ఇంతవరకు పాల్గొని, వివిధ స్థాయిలలో పారితోషికములు పొందినవారికి సంబంధించిన వివరములు—అనగా పండితుల, విద్వాంసుల, శాకారుల యోగ్యతలు, అనుభవములు, విద్యార్హతలు, కథాకాలక్షేపములను వారు నిర్వహించిన తగియున్నారా? వారికి యిస్తున్న పారితోషికములు, ప్రయాణవసతి, భోజన ఖర్చులు సమంజసముగా వున్నవా? వాటిని ఏ పద్

గుడివాడపురపాలకసంఘం

—పాతిక సంవత్సరాలలో అభివృద్ధి

కృష్ణా జిల్లాలోని రెవిన్యూ డివిజనులు గుడివాడ పట్టణము ప్రధాన కేంద్రముగ విరాజిల్లుచున్నది. విజయవాడ, బందరు, భీమవరము, కైలే అయినంలో కూడలిగా నుండి పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురమునకు కలుపు రైలు మార్గము పరిగి యున్నది. ఈ జిల్లాలో గుడివాడ పట్టణము ధాన్యాగారమని చెప్పుటకు అతిశయోక్తి లేదు. ఇది పంచాయితీగా ఉండి 1—4—1937 నుండి పురపాలక సంఘముగ రూపొందినది. శ్రీ వీ.యస్. వాసుదేవన్ గారు స్పెషల్ ఆఫీసరుగా నుండి ప్రథమముగా ఈ పట్టణ పురపాలక సంఘమునకు ఎన్నికలు జరిపించి మొట్టమొదటి కమీషనరుగనున్న పురపతిని పొందగలిగినారు. ఈ పట్టణము పాతగుడివాడ ఏరియమ్రులనున్న తేజలోలు పెదఎరుకపాడు మందపాడులతో కలిపి 2.6 చదరపుమైళ్లు విస్తీర్ణమును కలిగియున్నది. ఆరంభమున 12 వార్డులగా విభజించబడి 2786 హౌటర్లతో 16 మంది పురపాలక సంఘ సభ్యులు ఎన్నుకొనబడిరి. ది. 14.5.1938

శ్రీ కోగంటి రాజబాబు
గుడివాడ మునిసిపల్ చైర్మన్.

న స్వర్గీయ శ్రీ తుమ్మల సీతారామబ్రహ్మ చౌదరి గారు మొదటి పురపాలక సంఘాధ్యక్షుడ పదవినలంకరించిరి. వారు తనారోగ్యకారణములవలన పదవినుండి విరమించుకొనుటచే అప్పటి ఉపాధ్యక్షులైన శ్రీ కోకెళ్ల నరసింహం గారు అధ్యక్షత వహించి స్వీకరించిరి. 29.7.1943 నుండి శ్రీ అడుసుమిల్లి వెంక సుబ్రహ్మణ్యంగారు వాల్గ సంవత్సరములు అధ్యక్షస్థానమునందుండిరి.

1.4.1947 న కమీషనరుగా నున్న శ్రీ యస్. రామమూర్తి గారు స్పెషల్ ఆఫీసరుగా వ్యవహరించిరి. ది. 23.3.48 స్వర్గీయ శ్రీ కొనుగంటి వెంకటనుబ్రహ్మణ్యగుప్తగారు పురపాలక సంఘాధ్యక్షులుగా ఎన్నికైరి. వారి పదవి. 6.3.50 న విశ్వాసరాహిత్య తీర్మానం ఆమోదింపబడుటచే అప్పుడు ఉపాధ్యక్షులైన స్వర్గీయ మూడెడ్ల రామారావుగారు అధ్యక్షులుగనుండిరి. ది. 27.9.51 న శ్రీ కోగంటి వెంకటరత్నంగారు పురపాలక సంఘాధ్యక్షులుగా ఎన్నుకొనబడి ది. 31.10.'52 వరకు పదవిలోనుండిరి. మరల వారే. ది. 19.11.'52 న కొన్నిసార్లు వారిచే అధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి. ది. 30.6.'56 వరకు పూర్తి కాలము అధ్యక్షస్థానమున నుండిరి.

1951 సం. జనాభా శిక్షణనుసరించి ది. 29.4.'56 నాటి ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారము వార్డులు పునర్వ్యవస్థీకరింపబడి పురపాలక సంఘ సభ్యుల సంఖ్య 15కి, రిజర్వు స్థానములు కలుపుకొని 24 కు పెరిగినది.

16.7.'54 నూతనముగ ఎన్నికైన కౌన్సిలువారిచే శ్రీ యం.పి.యస్. (బ్రహ్మానందంగారు అధ్యక్షులుగ ఎన్నుకొనబడి ది. 30.9.'59 వరకు పూర్తికాలము పదవిలో నుండిరి. ది. 17.10.'59 నుండి శ్రీ కోగంటి రాజబాబయ్యగారు అధ్యక్షస్థానమును అధిష్ఠించియున్నారు.

ఈ పట్టణపు జనాభా పురపాలక సంఘముగ రూపొందిన పూర్వము 18006 ప్రస్తుత జనసంఖ్య క్రమారము 46000 ది. 30.7. 1956 ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారము ది. 1.8.'56 ప్రథమశ్రేణి పురపాలకసంఘ మైనది.

పురపాలక సంఘ నిర్మాణమునకు పూర్వము ఈ పట్టణమునొక్క ఆదాయము రు. 20618 లు ప్రస్తుత ఆదాయము అన్ని విధములగు పద్దులు కలిసి పది లక్షల తొంబది వాలుగువేల ఆరు రూపాయలు. పురపాలక సంఘారంభము న రూ. 19790 లు ఖర్చు కాగా ప్రస్తుతము అన్ని సౌకర్యములకు పది లక్షల డెబ్బది మూడువేల నాలుగువందల ముప్పది తొమ్మిది రూపాయలు ఖర్చు అగుచున్నది. పురపాలక సంఘ నిర్మాణమునాటి నుండి నేటివరకు నీ క్రిందనుదహరించిన విధముగ కన్నులకు కట్టినట్లు అభివృద్ధి కనబడుచున్నది.

కార్యాలయము:— ఇది పంచాయితీగా నుండగా కార్యాలయము చిన్న పెంకుటిల్లుగనున్నది. ఈ పురపాలక సంఘము శ్రీ కోగంటి వెంకటరత్నము గారు అధ్యక్షులుగా నున్న కాలములో మూడున్నర లక్షల రూపాయలతో "రత్నాబిల్డింగు" అను పేరుతో మందరవైన భవనము నిర్మించుకొన్నది. క్రింది భాగము అద్దెకు ఇవ్వబడి, పై అంతస్తు కార్యాలయముగ ఉపయోగపడుచున్నది. భరువదివేల రూపాయల ఖర్చుతో మునిసిపల్ కమీషనరు నివసించుటకు భవనము నిర్మించబడినది.

రహదారులు:— ఈ పురపాలక సంఘమున ఇంజనీరు, ఇద్దరు సూపరన్టెండెంట్లు, ఇద్దరు మేస్త్రీలు గలరు. పంచాయితీగానుండగ, రోడ్లనిడివి 19½ మైళ్లు మాత్రమే గలదు. ప్రస్తుతము ఈ పురపాలకసంఘమున రోడ్లు నిడివి 61 కిలో మీటర్లు 594 మీటర్లు. ఇందు సిమెంటు రోడ్లనిడివి 2 కిలోమీటర్లు 238 కిలోమీటర్లు కంకర రోడ్లనిడివి 46 కి.మీ. 012 మీటర్లు ఇతరములు 13 కి.మీ. 344 మీ. గలవు. నివేశనంద తిలక్ రోడ్లు కూడ అభివృద్ధియందున్న అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య, కోగంటిరాజబాబయ్య రోడ్లు కూడ అభివృద్ధియందున్నవి. ప్రొఫెసర్ ఒకరెడ్డిను నిర్మించి నొడుగులను ఏర్పాటు చేయబడినది. రయిలవ్వల్లో సన్న వర్తకమునకు తిరిపేని నూతనముగా 8000 రూ. ఖర్చుతో మున్సిపాలిటీ వారు పునర్నిర్మించిరి.

ఈ పురపాలక సంఘము వారు ఎలక్ట్రిక్ దీపములను సమకూర్చుటకు సాలీనా వేలరూపాయలు ఖర్చు పెట్టుచున్నారు.

సెకండరీ విద్య:— ఇది పంచాయితీగా నుండు కాలమున కృష్ణా జిల్లా బోర్డువారి యాజమాన్యమున ఒక ఉన్నత పాఠశాల, ఒక బాలికల హయ్యర్ ఎలిమెంటరీపాఠశాల మాత్రము గలవు. నేడు ఈ పురపాలక సంఘము ఒక హైయ్యర్ సెకండరీ స్కూలును ఒక బాలికోన్నతపాఠశాలను ఒక ఉన్నత పాఠశాలను విద్యహీనుటయేగాక క్రిందటి సంవత్సరమును వరకు మాధ్యమిక పాఠశాలగా నున్నదానిని ది. 15.7.'64 న ఉన్నత పాఠశాలగా మార్చినది. ఈ పాఠశాలలయందు మొత్తము 2,900 విద్యార్థులు చదువుకొనుచున్నారు. సాలీనా ఈ సంస్థలకు రమారమి 2.68 లక్షలు ఖర్చు అగుచున్నది. 140 మంది ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు పని చేయుచున్నారు. ఆదనపు భవనములు సమకూర్చబడుచున్నవి. ఈ మునిసిపాలిటీ యాజమాన్యమున రెండు పశువులమందిరములు కలవు. పాగులాబ్‌చంద్ పొజుమల్‌గారు గ్రంథాలయమునకుగానూ ఈ మునిసిపాలిటీకి ఒక భవనమును కట్టించిఇచ్చినారు.

ప్రాథమిక విద్య:— పురపాలక సంఘ నిర్మాణారంభమున ఇచట 6 ప్రాథమిక పాఠశాలలు గలవు. నేడు పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలల సంఖ్య 27 కు పెరిగినది. 129 మంది ఉపాధ్యాయులు పని చేయుచున్నారు. ఈ పాఠశాలలో 4575 మంది విద్యార్థి విద్యార్థినులు చదువుకొనుచున్నారు. 6 పాఠశాలలకు మాత్రము స్వంత భవనములు గలవు. ప్రాథమిక విద్యపై ఈ మున్సిపాలిటీ వారు ఒక లక్ష ఏబదియారువేలు ఖర్చు పెట్టుచున్నారు.

ప్రజారోగ్యము:— ఇది పంచాయితీగా నుండగా ఇద్దరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మాత్రము ఉండిరి. నేడు హెల్త్ ఆఫీసరు 6 గురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు 4 గురు హెల్త్ అసిస్టెంట్లు గలరు. ఈ పట్టణమున ఒక మాతా శిశు సంరక్షణాలయము గలదు. అందు ఉమెన్ మెడికల్ ఆఫీసరు 4 గురు మిడ్వైఫ్ అసిస్టెంటులు పని చేయుచున్నారు. 1960 సం. న స్వర్గీయ శ్రీ గూడూరు రామచంద్రుడుగారి తరఫున "సేవా సమితి" ట్రస్టువారు ఒక భవనమును ఒక వ్యాసు ఈ మునిసిపాలిటీకి ఇచ్చినారు.

అరంభమున 5 చెరువులు మంచినీరు, సమకూర్చుటకు బావులును గలవు. సమాజాభివృద్ధి పథకము క్రింద అదనముగ 3 బావులను త్రవ్వబడినది. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగు డివిజన్ వారి అధ్వర్యమున 28.59 లక్షల ఖర్చుతో తలపెట్టబడిన ప్రొజెక్టెడ్ వాటర్ సప్లై పథకముయొక్క మొదటి దశ నిర్మాణములో ఉన్నది. సర్వీసు రిజర్వాయరు నిర్మాణము పూర్తి అయినది. పంపులచెరువుయొక్క నిర్మాణము చురుకుగా సాగుచున్నది. నలుప్రాంతములలో మూడుగుంటిటి పారుదలకు కాలువల సౌకర్యము ఏర్పాటు చేయబడినది. సమగ్రమగు మురుగునీటి పారుదలపథకము పరిశీలనలోనున్నది. ఈపట్టణమును ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీసువారి సబ్‌స్టేషన్ గలదు. 2 ఫైరింజనులు, రెడ్‌క్రాస్ లంబులెన్సు గలవు.

ఆదాయమునిచ్చు కార్యక్రమములు:— మార్కెట్టులు: (1) ఈ మున్సిపాలిటీ "శ్రీ ప్రకాశం మున్సిపల్‌మార్కెట్" అనుపేరుతో 8 షాపులు గల మార్కెట్‌ను రు. 15000 ఖర్చుతో నిర్మించినది. ది. 24.8.'62 దినికి కృష్ణా జిల్లా కలక్టరుగారైన శ్రీ యస్.ఎ. కబీర్ గారు ప్రారంభోత్సవము చేసిరి. (2 "శ్రీ వెంకటేశ్వర మున్సిపల్ మార్కెట్" అనుపేరుతో రూ. 34000 లు ఖర్చుతో 13 షాపులు గల మరియొక మార్కెట్ నిర్మింపబడినది. దీనికి 14.9.'62 మున్సిపల్ పరిపాలనాశాఖామాత్యులైన శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు శంఖుస్థాపన చేసిరి. ది. 18.12.'63 న అప్పటి ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులైన శ్రీ పి. చంద్రారెడ్డిగారు ఈ "శ్రీ వెంకటేశ్వర మున్సిపల్ మార్కెట్టు"కు ప్రారంభోత్సవం జరిపిరి. అదనముగా మరి 9 షాపులు రు. 25000 లు ఖర్చుతో నిర్మించి ఈరోజున ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి అధ్యక్షులైన శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారిచే ప్రారంభోత్సవము జరుపబడినది. (3) లక్ష రూపాయల ఖర్చుతో 23 షాపులు గల "శ్రీ కటారి సుబ్బయ్య మునిసిపల్ మార్కెట్" మొదటి దశ నిర్మాణము పూర్తి అయినది. ది. 21.11.'63 న గుడివాడ పట్టణ పురపాలక సంఘ మాజీ అధ్యక్షులును, శాసన సభకు మాజీ సభ్యులునైన శ్రీ అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యము గారు "శ్రీ కటారి సుబ్బయ్య మున్సిపల్ మార్కెట్టు" కు శంఖుస్థాపన చేసిరి. ఆ మార్కెట్టునకే ఈ రోజున ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి గారు ప్రారంభోత్సవము చేసిరి. రెండు ఆఫ్ట్ షాపులు కలుపుకొని 96 షాపులు గలవి. ఈ మార్కెట్టు నిర్మాణమునకు సమగ్ర పథకమునకు 96 లక్షల రూపాయల ఖర్చు అంచనాతో ప్రభుత్వమునకు పంపడమైనది. ప్రభుత్వమువారి సహకారముతో గ్రాంటులు, అప్పుల రూపములో కోరి ప్రజల తక్షణ సహాయము అందజేయుచున్నందులకు మేము ఎంతైన కృతజ్ఞులము.

వాల్మీక పంచవర్ష ప్రణాళికలో పట్టణాభివృద్ధికిగాను 96 లక్షల ఖర్చు అంచనాతో తలపెట్టబడిన కార్యక్రమములను అమలు జరిపినచో ఈ పట్టణమును సర్వాంగసుందరమైన స్థితికి తీసుకువచ్చినవారమగుదుము.

శ్రీ పి. ఎన్. వాసుదేవన్
రజతోత్సవం (27—వ) జరుపుకుంటున్న గుడివాడ పురపాలక సంఘ మొదటి కమీషనర్. వీరు ప్రస్తుతం పురపాలకశాఖ హైదరాబాదు డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.



27—వ తేదీన రజతోత్సవం జరుపుకుంటున్న గుడివాడ పురపాలకసంఘం భవనం.

నాటిగృధ్రవాడ... నేటి గుడివాడ

కృష్ణా జిల్లా గుడివాడ పురపాలకసంఘ రజతోత్సవాలను నేడు (27—9—64 ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తున్నారు. ఈ సందర్భంలో గుడివాడ పట్టణ అభివృద్ధిని వివరిస్తున్న ఈ ప్రత్యేక వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము. —సం.]

ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా జిల్లా మొత్తం మీద మూడో మూడు మునిసిపాలిటీలు ఉన్నాయి. ఇటు విజయవాడ, అటు మచిలీపట్టణం. మధ్యలో జిల్లాకు గుండెకాయవలె గుడివాడ మునిసిపాలిటీ ఉన్నది. రాజకీయంగా, సాంస్కృతికంగా, విద్యా వికాయకంగా, ఆర్థికంగా కూడా దేశంలోనే అతి ప్రాముఖ్యం గల ప్రాంతం ఇది.

గుడివాడ సమితుల ప్రదేశంలో, జిల్లాకు కీలక ప్రాంతంగా ఉన్నది. చుట్టూ ఉన్న పల్లెటూళ్లు అన్నీ ధనధాన్యాలు సమృద్ధిగా ఉన్నవే. అంతా మాగాణి ప్రాంతమే. గుడివాడ పట్టణమే అయినా పల్లెటి వాతావరణం లోనే ఉంటుంది.

పౌరాణిక ప్రశస్తి

గుడివాడ పౌరాణిక ప్రశస్తి కల ప్రదేశం. రావణుడు దండకారణ్యం నుంచి సీతను తీసుకొని లంకకు పోతూ ఉండగా జటాయువు ఇక్కడనే (పాటిమీద) అతని విమానాన్ని ఎదుర్కొనగా రావణుడు దానిని సంహరించి, ఆ పాప పరిహారార్థమై ఒక శివలింగాన్ని ప్రతిష్ఠించాడని ప్రతీతి. ఆ శివలింగం పడమటి భాగంలో ఒక వైష్ణవ దేవాలయం (గుడి) కూడా ఉండేది. అందుచేతనే దీనికి గృధ్రవాడ అని, గుడివాడ అని పేరు వచ్చిందంటారు. ఏది ఏమయినా, శైవ, వైష్ణవాలు ఇక్కడ సహజీవనం నెరపాయి. మనమధ్యదియుల కాలంలో ఈ దేవాలయం పడగొట్టి దేవాలయం సగభాగంపై మసీదు కట్టారు. ఆ శివలింగాన్ని తీసివేయాలని ముసల్మానులు ఆరంభించి అడుగులవరకు త్రవ్వినా దాని అంతా దరీ కనబడలేదట. ఆ శివలింగం ఇప్పటికీ ఉన్నది. ఇక్కడి రామాలయం, వేణుగోపాలస్వామి ఆలయం, భీమేశ్వరాలయం కూడా పురాతనమైనవే. రెండు గ్రంథాలయాలు కూడా ఇక్కడ ఉన్నాయి.

గుడివాడలోని జైనాలయం దేశవిభాగాన్ని గాంచినది. పార్శ్వనాథుని విగ్రహం ప్రతమంలో భీమేశ్వరాలయంలో ఉండేది. అధునికంగా మూడు లక్షల రూపాయల వరకు వెచ్చించి శ్రీజ పారాతి ఆలయాన్ని నిర్మించి విగ్రహాన్ని తరలించారు. కళాత్మకమైన బంగాలీ విగ్రహాలు ఆసియా ఖండంలో మూడు ఉన్నాయని, వాటిలో ఇది ఒకటని అంటారు. కొన్ని లక్షల రూపాయలు విలువ చేసే బంగారు ఆభరణాలు, పరికరాలు ఈ దేవునికి ఉన్నాయి. ఉత్సవ సమయంలో భారతదేశం నలుమూలల నుంచి జైన యాత్రికులు ఇక్కడకు వస్తారు. అంటే, కొందరు ఇది పార్శ్వనాథుని రూపం కాదని, బుద్ధ విగ్రహమని కూడా అంటారు.

ఇది ప్రసిద్ధ భాద్ర క్షేత్రం కూడాను. దక్షిణదేశ భద్ర మహోత్సవంలో పేర్కొనబడిన చరిత్ర గుడివాడకు ఉన్నది. ఇక్కడి శిథిల స్తూపం (లంజదిబ్బ) అందుకు సాక్ష్యం.

దివ్యజ్ఞాన సమాజం వారి ప్రార్థన మందిరం ఒకటి ఇక్కడ ఉన్నది. అనిబిసెంట్ గుడివాడలో ఉపన్యాసాల నిచ్చింది.

చారిత్రకంగా గుడివాడకు విశేష ప్రాముఖ్యమున్నది. శాతవాహనులు, ఇక్ష్వాకులు, పల్లవులు, సాలంకాయనులు, విష్ణుకుండినులు, రాష్ట్రకూటులు, చోళులు, కాకతీయుల కాలంలో గుడివాడ, పరిసర ప్రాంతం చాలా అభివృద్ధి చెందినది. గజపతులు, రెడ్లు, గోల్కొండ నవాబులు కూడా రాజకీయంగా గుడివాడకు విశేష ప్రాధాన్య మిచ్చారు.

గుడివాడలో శాతవాహనుల నాణాలు అనేకం దొరికాయి. విరియం 'రి', రాబర్ట్ స్యూయల్, తదితర చారిత్రక పరిశోధకులకు కొన్ని రోమన్ నాణాలుకూడా దొరికాయి. సీసం, రాగి, వెండిలో మూసి పోయబడిన ఆంధ్ర చక్రవర్తుల నాణాలు కూడా ఇక్కడ విశేషంగా దొరకడాన్ని బట్టి ఆంధ్ర చక్రవర్తులు విదేశాలతో— ముఖ్యంగా లోపాభో పారా వాణిజ్యాన్ని జరిపినట్లు విదిత మవుతున్నది.

పల్లవుల కాలంలో వేంగిదేశం రెండు "విషయ"లుగా విభజింపబడినది. ఒక విషయ పేరు వేంగి, రెండవ విషయపేరు గృధ్రపురం (గుడివాడ). ప్రస్తుత దివి, బందరు, గుడివాడ, కైకలూరు తాలూకాలు (గృధ్రపురం (గుడివాడ)లో ఉండేవి.

సంస్థానాధిపతుల కాలంలో సంయుతం గృధ్రపురం (గుడివాడ)లో ఉండేది.

సంస్థానాధిపతుల కాలంలో సంయుతం గుడివాడ ప్రాముఖ్యత చెక్కు చెదరలేదు. గుడివాడపై హక్కుల కొరకు కొన్ని పోరాటాలే జరిగాయి. 'చార్ మహల్' సంస్థానంలో గుడివాడ ఒక భాగం.

స్వాతంత్ర్యోద్యమం

దేశ స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఉన్న పోరాటరంగాలలోను గుడివాడ అగ్రగణ్యతలో నిలిచింది.

హరిజనోద్ధరణం, స్వదేశీ ఉద్యమం, వస్త్రశుద్ధి— సరుకుల సత్యాగ్రహాలు, మద్యపాన నిరాకరణ, పికెటింగ్, నల్లజండాల ప్రదర్శన, విదేశీ వస్త్ర బహిష్కరణ, ఖాది, మద్య నిషేధం, పహాయి నిరాకరణ మొదలైన అన్ని ప్రజా ఉద్యమాలలోను గుడివాడ పౌరులు అమితోత్సాహంతో పాల్గొన్నారు. అనేక త్యాగాలు చేశారు. లాఠీఛార్జీకి గురయారు. జైలుకు వెళ్లారు. హింసించబడ్డారు అయినా, తిరిగి కార్యరంగంలో ప్రత్యక్షమై స్వచ్ఛంద సేవకులయినారు. ఆ బాటి యోధులు కార్యకర్తలను ఈ సందర్భంలో ఒకసారి స్మరించడం అనుచితం కాదు. వారిలో కొందరు : శ్రీయుతులు మూడెడ్ల రామారావు, ముదుమూరు గురురాజు, గుళ్లపల్లి రామప్రహ్మం, కేతవరపు లక్ష్మీ నరసింహారావు, కొడాలి బసవయ్య, కాజ వెంకటామయ్య, నూరబసవేని ప్రభాకరరావు, పరసా రామలింగం, దెవులపల్లి స్వామినాథ శాస్త్రి, కొపరాజు—సీతారామయ్య, వల్లభనేని రామప్రహ్మం, చలసాని వెంకట సుబ్బయ్య, కోనేరు వీరరామయ్య, ఘంటా వీరరాఘవయ్య, మాగంటి వెంకటకృష్ణయ్య, రాళ్లబండి దుర్గా వాగ్దేవరావు, తుమ్మలపల్లి వెంకటకృష్ణయ్య, చిట్టా శ్రీమన్నారాయణ మూర్తి, భాగవతుల పూర్ణానందం, బొగ్గరపు వెంకట కృష్ణయ్య, చిట్టా ప్రగడ రంగారావు, చెరువుమల్లి కార్తున్నుడు, బెడతంపల్లి సత్యన్నారాయణ, సీతయ్య, గోనుగుండ్ల సుబ్రహ్మణ్యాంగప్త ప్రభృతులు.

మగవారితోపాటు మహిళా మణులు స్వాతంత్ర్యోద్యమంలో ముందంజ వేశారు. వారిలో కొందరు : శ్రీమతులు గోనుగుండ్ల, లక్ష్మీ సరసమ్మ, అరికెపూడి ఉషారాణి, వల్లభనేని సీతారామలక్ష్మమ్మ, పాటూరి కౌసల్యాదేవి, చెరుకూరి సౌభాగ్యమ్మ, తిరుపురనేని కౌసల్యమ్మ, కన్నెగంటి నాగరత్నమ్మ, ఎ. సుగుణమణి, ఘంటా మల్లికాంబ, కోనేరు భరతమ్మ, పున్నమ్మ, యశోదమ్మ, గుమ్మడి వెంకమ్మ ప్రభృతులు.

సాంస్కృతిక ప్రగతి

సాంస్కృతిక రంగంలో గుడివాడ విశ్వ విఖ్యాతి గాంచినది. కవులు, చిత్రకారులు, గాయకులు, నటులు గుడివాడ కీర్తిని దిగంతాలకు వ్యాపింప చేశారు.

రంగస్థలి, చలనచిత్ర, సంగీత కళారంగాలలో శ్రీయుతులు కోడూరు అప్పయ్య, అక్కినేని నాగేశ్వరరావు, పామర్తి సుబ్బారావు, సూరిబాబు పాండగు సుబ్బారావు, అడ్డుమిల్లి వెంకటసుబ్బారావు, శేషగిరిరావు, సూరపనేని ప్రభాకరరావు, కైకాల సత్యనారాయణ, జంధ్యాల గౌరీనాథశాస్త్రి, కడారినాథభూషణం, పి గెల వెంకటేశ్వర్లు, ఘంటసాల వెంకటేశ్వర్లు, నన్నపాల మంగయ్య, శ్రీమతులు దామరతిలకం, కోటీశ్వర్లు, గిరిజ, రాజేశ్వరీదేవి, నగరాజకుమారి, కోమలి, తులసి, గంగాలక్ష్మి, ప్రభృతులు ఇక్కడివారే.

ప్రముఖ చిత్రకారులు శ్రీయుతులు కొప్పిక వేణుగోపాల్, ఎం. ఎస్. రామారావు గారలు గుడివాడ వాస్తవ్యులే.

ఆంధ్రావనిలో నాటక కళపునరుద్ధరణకు పూనుకొని, దానికి నవజీవం ప్రసాదించిన ఆంధ్ర నాటక కళాపరిషత్ కార్యస్థలి గుడివాడే.

శ్రీరామ విలాస సభ ప్రతిపాదు త్యాగరాజ సంగీత ఉత్సవాలను నిర్వహిస్తుంది.

ప్రఖ్యాత నాట్యమండలి శ్రీ పామర్తి సుబ్బారావు దర్శకత్వంలో కొత్త ప్రయోగాలను సృష్టిస్తుంది.

సుబ్బారావు, కల్యాణి, బుద్ధ ప్రదాయిని, లాజర్సల్ మురళి వంటి కొన్ని పత్రికలు సయుతం ఇక్కడి నుంచి వెలువడినాయి.

ఆంధ్ర సలంద, కవిరాజ సాహిత్య విపులం, పద్యాల రచయితల సంఘం, శ్రీ కృష్ణరాయ భాషాభి వర్ధక సంఘం మొదలైన సంస్థలు వాఙ్మయ పోషణకు, సాహిత్యాభివృద్ధికి, రచయితలను ప్రోత్సహించడానికి విశేష కృషి చేస్తున్నాయి. ఆంధ్ర సలంద సంస్థ కొన్ని గ్రంథాలను ప్రచురించడమే కాక, పరిశోధక పీఠాలను నిర్వహించింది.

శ్రీయుతులు వల్లా రాధాకృష్ణశర్మ దివ్య బంధురమైన పాత్రికేయ వ్యాసాలు, కథలు, నవలలు, నాటకాలు, నాటికలు, కవితలు, పద్యాలు, గేయాలు, సమీక్షలు, పరిశోధనలు, అనువాదాలు, ఇలా ఎన్నో రచనలు చేశారు. ఆంధ్ర పత్రిక, ఆంధ్ర జ్యోతి, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, ఆంధ్ర పత్రిక ఆదివారం, ఆంధ్ర పత్రిక వారపత్రిక, ఆంధ్ర పత్రిక మాసపత్రిక, ఆంధ్ర పత్రిక సంపుటి, ఆంధ్ర పత్రిక సంపుటి, ఆంధ్ర పత్రిక సంపుటి

భారత్‌లో అమెరికన్ లచే ఎరువుల ఫ్యాక్టరీలు

కార్యక్రమానికి వచ్చే మార్చిలో తుది రూపం : కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25 : ఒక్కొక్కటి 10 లక్షల టన్నుల నైట్రోజినస్ ఎరువులు ఉత్పత్తి చేయగల ఐదు కర్మాగారాలను మన దేశంలో నిర్మించడానికి ముందుకు వచ్చిన అమెరికన్ కంపెనీలబృందం కార్యక్రమం, వచ్చే మార్చిమాసంలో తుది రూపం ధరిస్తుందని కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడ చెప్పారు.

ఈ కార్యక్రమంపై తుది నిర్ణయాలు జరిగినతరువాత 18 మాసాలలో మొట్ట మొదటి కర్మాగారం ఉత్పత్తి ప్రారంభించగలదనీ, ఆ మీదట ప్రతికొన్నివేలకు ఒక్కొక్క కర్మాగారం చొప్పున ఏర్పాటు కాగలదనీ, ఆయన వివరించారు.

పునః ప్రారంభమైన రాష్ట్ర వ్యవసాయ మంత్రుల ఇష్టాగోష్ఠి సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సంగతి చెప్పారు. దేశంలో రసాయనిక ఎరువులకు గిరాకీ పెరిగినవిషయం ప్రస్తావించి, ఈ ఏడు నైట్రోజిన్ ఎరువుల అవసరాలను పూర్తిగా తీర్చలేక పోవచ్చునన్నారు.

ఈ సంవత్సరం 6 లక్షల టన్నులకు పైగా రసాయనిక ఎరువులు కావలసి ఉంటాయని అంచనా వేయబడిందనీ, 1963–64 సంవత్సరంలో వాడకానికంటే ఇది 60 శాతం ఎక్కువనీ అయన చెప్పారు.

ఉత్తరోత్తరా అవసరాలకు తగ్గట్టుగా సరఫరాలు సమకూర్చుకోగలిగేందుకు ముందుగా చర్యతీసుకునే నిమిత్తం, వచ్చే మూడేళ్లలో ఎరువుల అవసరాలను గూర్చి అంచనాలు తయారు చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

ఎరువులను ఎగుమతిచేసే కొన్నిదేశాలు, మనదేశం అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వమన్నట్లు తమకు హామీ ఇచ్చాయనీ, సహాయ కార్యక్రమంక్రింద ఎరువులను ఎగుమతిచేసే విషయం పరిశీలించడానికి అమెరికా సంసిద్ధంగా ఉన్నదనే శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

వ్యవసాయ పరిశోధన కార్యక్రమాలకు అయ్యేఖర్చును యావత్తు భరించే విషయం కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆయన తెల్పారు.

ఉన్న సాధనసంపత్తిని, వ్యవసాయ శాస్త్ర నిపుణులను సమన్వయ పూర్వకంగా వినియోగించుకుని, వ్యవసాయోత్పత్తిపై గరిష్ఠ ప్రభావం చూపటం అవసరమని ఆయన నొక్కి చెప్పారు.

వచ్చే పంటకాలానికి ఎరువుల సరఫరా

కేంద్రప్రభుత్వ చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26 : వచ్చేరాబి కాలంలో రైతులకు కావలసినవ్వే ఎరువుల తగుప్రమాణంలో అభింపజేసేందుకు చర్యలు తీసుకొనటం జరిగిందని వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ జి. ఆర్, కామత్ నిన్న ఇక్కడ రాష్ట్ర వ్యవసాయమంత్రుల ఇష్టాగోష్ఠి సమావేశంలో తెల్పారు.

రసాయనిక విరుగుడుపదార్థం ధరల సమన్వయను, వాటి అమ్మకాలను అభివృద్ధి పరచే చర్యలను పరిశీలించేందుకు కేంద్రప్రభుత్వం ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించిందని ఆయన చెప్పారు.

ఎరువులవాడకాన్ని అభివృద్ధిపరచేందుకు ధరలు తగ్గించటం, పంపకం ఏర్పాట్లు అభివృద్ధిపరచటం అవసరమని రాష్ట్రవ్యవసాయ మంత్రులు సూచించారు.

పశ్చిమ బెంగాల్‌లో సదాచార సమితి 29 న సందాచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 : పశ్చిమ బెంగాల్‌లో సదాచారసమితి అనుబంధశాఖకు ప్రారంభోత్సవం జరపడానికి దేశీయాంగ మంత్రి శ్రీ నందా సెప్టెంబరు 29 న కలకత్తాకు వెడతారు.

ముఖ్యమంత్రి శ్రీ సేన్, రాష్ట్ర నాయకుడు శ్రీ అతుల్యఘోష్‌ల ఆహ్వానాన్ని పురస్కరించుకొని శ్రీ నందా కలకత్తాప్రయాణంపెట్టుకున్నట్లు తెలియవస్తున్నది.

పశ్చిమ బెంగాల్ శాఖకు అధ్యక్షులుగా వుండవలసిందని కలకత్తా హైకోర్టుచీఫ్ జస్టిస్ న్యాయమూర్తి శ్రీ దేవవ్రత ముఖర్జీని అర్థిస్తున్నారు.

ప్రభుత్వోద్యోగుల ఆస్తుల సమస్య

నిబంధనల సవరణకు ప్రభుత్వం యోచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26 : ప్రభుత్వోద్యోగులు బహుమతులు పుచ్చుకొనడం, పెట్టుబడులు పెట్టడం, ఆస్తులు కల్గివుండటం మొదలైన విషయాలనుగురించి ఉద్యోగుల ప్రవర్తన నిబంధనలను సవరించడాన్నిగూర్చి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నిన్న రాజ్యసభలో దేశీయాంగ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ జె. హోతీ తెలియజేశారు.

శ్రీ ఎన్. కుర్రీ వేసిన ప్రశ్నకు సమాధానంగా నిబంధనలకు ముసాయిదా సవరణలు తయారైనాయని, ఇప్పుడు ఇది పరిశీలనలో వున్నాయనుగూడా శ్రీ హోతీ చెప్పారు.

ధాన్యం యోకు వ్యాపారులు

బొంబాయిలో మరో ముగ్గురి అరెస్టు

బొంబాయి, సెప్టెంబరు 26 : బొంబాయి క్రైంబ్రాంచి సి. ఐ. డి. లు నిన్న మరోముగ్గురు ధాన్యపు టోకువర్తకులను అరెస్టుచేశారు.

అవసరవస్తువుల చట్టం సమకూర్చవలసిన సమాచారాన్ని సమకూర్చడానికి వీరు తిరస్కరించినందువల్ల వీరు అరెస్టుచేయబడినట్లు తెలియవస్తున్నది.

ఈ ముగ్గురు పూనానుంచి వచ్చిన వర్తకులు. ఆతర్వాత వీరిని బెయిలుమీద విడుదల చేశారు.

వీరితో ఇంతవరకు ఇట్లా అరెస్టుచేయబడిన అనంతరం బెయిలుమీద విడుదలచేయబడిన ధాన్యపువర్తకులు 16 మంది ఇంతకుపూర్వం 13 మంది విషయంలో ఇట్లా జరిగింది. అరెస్టుకాబడి, బెయిలుమీద విడుదల చేయబడిన ఈ వర్తకులలో అఖిలభారత ధాన్యపువర్తకుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ హసంపేంజీగూడా వున్నారు.

నిన్న ఈ వర్తకుల తాలూకు ప్రతినిధులు మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కలుసుకున్నారు అప్పుడు వీరితోపాటు శ్రీ బి. డి. సోమాని, శ్రీ రతిలాల్ గాంధీలుగూడా ఆ జరిగిన మంతనాలలో పాల్గొన్నారు,

ఆ అనంతరం వీరందరు మహారాష్ట్ర అంతరంగిక మంత్రిని ఆయన ఇంటికిపోయి చూచారు.

ఇప్పుడు ప్రభుత్వానికి, వర్తకులకు మధ్య ఏర్పడ్డ తగాదాను ఏదోవిధంగా పరిష్కారం చేయడానికి కృషి జరుగుతున్నది.

ఆహారధాన్యాల గిడ్డంగిపై దాడి

కొల్హాపూర్, సెప్టెంబర్ 26 : ఇక్కడకు 20 మైళ్ల దూరంలో వున్న ఇచ్చల్‌కరంజీ పట్టణంలో ప్రజలు బరితప్పి ఆహారధాన్యాల గిడ్డంగిని దోచుకున్నారని, దాని కి న్నప్పుడు పెట్టడానికి ప్రయత్నించారని పోలీసు అధికారులు చెబుతున్నారు. ఈ సంఘటన నిన్న సాయంతం జరిగింది. ఈ దాడిసందర్భంలో జనం పోలీసులపై రాళ్లుగూడా రువ్వారట. ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్‌తో సహా కొంతమంది పోలీసులు ఈ సందర్భంలో గాయపడ్డారు.

ఇక్కడి చేరిన వార్తలనుబట్టి దాదాపు 3 వేలమంది సంతబజారుకు వచ్చారనీ,జవార్ ధాన్యాన్ని చౌకధరలకు అమ్మవలసిందిగా కోరారనీ, ఆ సందర్భంలోనే ఈ అల్లరి జరిగిందనీ తెలుస్తున్నది.

ఇప్పుడు ఇచ్చల్‌కరంజి పట్టణంలో 144 సెక్షన్ అమలుపరిచారు. కొల్హాపూర్ నుంచి డి. ఎస్, పి. శ్రీ టి. జి. ఎస్.అయ్యర్ ఆ పట్టణానికి బయలుదేరి వెళ్లారు.

గుర్తింపు కార్డులవల్ల కొత్త సమస్య

హైదరాబాద్, సెప్టెంబరు 24 :తక్కువ ఆదాయ వర్గాలవారికి చౌక దుకాణాలనుండి బియ్యం, గోధుమ, పంచదార తీసుకొనుటకు గుర్తింపుకార్డులు ఇచ్చినతరువాత గృహిణులకు ఒక కొత్తసమస్య ఎదురైంది.

ఒక ప్రాంతములో వుంటున్నవారికి దూర ముగావున్న మరొక ప్రాంతములోని దుకాణాలను కేటాయించారు. ఉదాహరణకు సుల్తాన్ బజార్‌లో వుంటున్నవారికి ఉస్మాన్‌గంజి, హిమాయత్‌నగర్, పురానాపూల్ మొదలైన ప్రాంతాలలోని దుకాణాలను కేటాయించారు.

ఇంతేగాక కార్డులున్న కొంతమందిని 136 నెంబరు చౌక దుకాణములో కొనుక్కోమన్నారు. కాని ఆ దుకాణమే లేదు.



ఐర్లెండ్‌లో అధికార హోదాలో పర్యటించడానికి వెళ్లిన రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్ ఈ 22 వ తేదీన ఆర్బర్ హిల్ వద్ద 1916 నాటి ఐరిష్‌నాయకుల సమాధులమీద పూలహారాలు ఉంచుతున్న దృశ్యం.

భారత-పాక్ సమస్యలకు న్యాయమైన పరిష్కారం

బాధ్యత తమ ఉభయులమీద ఉన్నదని భుట్టోకు, స్వరణ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: కాశ్మీర్ పరిస్థితితో, భారత పాకిస్తాన్ దేశాల మధ్య గల ఇతర సమస్యలకు న్యాయమైన పరిష్కారాలు కనుగొనవలసిన బాధ్యత "మన ఉభయుల మీద ఉన్నది" ని భారతవిదేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్, పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జుల్.ఎ. భుట్టోకి వ్రాసిన లేఖలో తెలియజేశారు.

శ్రీ భుట్టో పంపిన అభ్యర్థనాన్ని అంగీకరిస్తూ శ్రీ స్వరన్‌సింగ్ ఈ లేఖ వ్రాశారు. ఉభయ దేశాల మధ్య కల సమస్యల పరిష్కారం విషయంలో ముందు చూపుతో కూడినవైఖరి అనుసరిస్తేనే పాకిస్తాన్‌తో తమ పర్యటన ఫలప్రదమై, తాము ఉభయులు పెట్టుకున్న లక్ష్యం నెరవేరగలదని ఆయన వివరించారు.

ఈ లేఖ నిన్న కరాచీలో అందజేయబడింది.

కాశ్మీర్ వివాదాన్ని ఇదమిత్థంగా ఏ పద్ధతిలో పరిష్కరించుకోవచ్చునో "చర్చించే వీలు ఉండగలదని, "ఈ సమస్యను ముందుకు తీసుకువెళ్లి మా అధ్యక్షుడు మీ ప్రధాన మంత్రి సమావేశం కావడానికి అవసరమైన ప్రాతిపదిక ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుంద"ని తాము ఆశిస్తున్నట్లు శ్రీ భుట్టో తమ లేఖలో పేర్కొన్నారు.

శ్రీ భుట్టో, శ్రీ స్వరన్‌సింగ్‌కు పంపిన సందేశంలో ఇంకా ఇలా ఉంది: "నా అధ్యక్షుడు, మీ ప్రధాన మంత్రి సమావేశం కావటం వాంఛనీయమన్న విషయమై కొంత సమాలోచన జరిగిన సంగతి మీకు తెలుసు. మనమిద్దరం ముందుగా సమావేశమైతే ఇప్పుడు సంకల్పించిన అధినాయక సమావేశానికి ప్రాతిపదిక రూపొందించవచ్చునని నాకు అనిపిస్తోంది. ఈ సూచనను మీరు అంగీకరిస్తున్నారనితెలిస్తే, ఇందు నిమిత్తం మన ఇద్దరికీ వీలైన తేదీ నిర్ణయించుకొన వచ్చు.

"ఇటీవల లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశానికి హాజరైనప్పుడు శ్రీ టి.టి. కృష్ణమాచారి, మా అధ్యక్షునితో జరిపిన మంతనాలను ఈ సందర్భంలో జ్ఞాపకం చెయ్యటం అవసరమని నేను భావిస్తున్నాను. కాశ్మీర్ నివారాన్ని ఎలా పరిష్కరించుకోవాలిఅన్నసమస్యను మా అధ్యక్షుడు చర్చిస్తూ, సమితి ప్రతినిధులు ప్రతిపాదించిన ముసాయిదా పరిష్కారాలన్నిటినీ పాకిస్తాన్ ఆమోదించటం, భారత దేశం తిరస్కరించటం జరిగినందున, న్యాయ సమ్మతమైన పరిష్కారాన్ని సూచించవలసిన బాధ్యత ఇప్పుడు భారత దేశం మీదనే ఉన్నదని శ్రీ కృష్ణమాచారికి చెప్పారు. ఈ వివాదాన్ని ఇదమిత్థంగా ఏ మార్గంలో పరిష్కరించుకోవచ్చునో చర్చించేందుకు దీనిని ముందుకు తీసుకువెళ్లి, మా అధ్యక్షుడు, మీ ప్రధానమంత్రి సమావేశం కావడానికి తగు ప్రాతిపదిక రూపొందించేందుకు మీరు వచ్చినప్పుడు వీలు కలుగుతుందని ఆశిస్తున్నాను.

శ్రీ స్వరన్‌సింగ్ ఈ 24 వ తేదీన ఇందుకు ప్రత్యుత్తరంగా వ్రాసిన లేఖలో ఇంకా ఇలా ఉంది: "న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హై కమీషనర్ ద్వారా మీరు పంపిన సందేశానికి కృతజ్ఞుడను. పాకిస్తాన్ వచ్చి మిమ్మల్ని కలుసుకొనడం, పాకిస్తాన్ అధ్యక్షునకు అభినందనాలు అందజేయటం నాకు ఆనంద దాయకం. అధినాయక చర్చలకు అనుకూలమైన వాతావరణం సృష్టించడానికి మన ఉభయులం చేసే కృషి పూర్తియం కాగలదని నేను అంగీకరిస్తున్నాను. నా పర్యటన సందర్భంగా భారత—పాకిస్తాన్ దేశాల మధ్యగల అన్ని సంబంధాలను గూర్చి మీతో చర్చించటం, మన విభేదాలన్నిటినీ పరిష్కరించుకునే మార్గాలను గూర్చి ఆలోచించటం నా అభిమతం. మన ఉభయదేశాల మధ్య గల సమస్యల విషయంలో ముందు చూపుతో కూడిన వైఖరి అనుసరిస్తేనే మీ అభ్యర్థనం పై నేను పాకిస్తాన్ రావటంలో మీరు, నేను పెట్టుకున్న లక్ష్యం నెరవేరుతుంది."

ఉక్కుకొరత తీర్చడానికి ఏర్పాట్లు

సంజీవరెడ్డి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26 : ప్రస్తుత ఉక్కు ఫ్యాక్టరీల ఉత్పత్తి శక్తిని పెంచి, కొత్త ఉత్పత్తి శక్తిని సృష్టించి ప్రస్తుతం సరఫరా తక్కువగాఉన్న ఉక్కు రకాల స్వదేశీ ఉత్పత్తిని పెంచటానికి చర్యలు తీసుకుంటున్నట్టు నిన్న లోక్‌సభలో ఉక్కు, గనుల మంత్రి శ్రీ ఎస్. సంజీవరెడ్డి ఒకరి ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

పరిమితంగాఉన్న విదేశీ ద్రవ్యంలో సాధ్యమైనంతవరకు దిగుమతులు చేసుకోవటానికి, వస్తువుల మార్పిడి ఒప్పందాల ప్రకారం దిగుమతులు చేసుకోవటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయనీ, సాధ్యమైనంతవరకు వెంటనే దొరికే వస్తువులను ఉపయోగించి వ్యవసాయ పరికరాలకు సమూలాలు తయారు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారని మంత్రి చెప్పారు.

తూర్పు పాకిస్తాన్‌లో జయప్రకాశ్ యాత్ర

అక్టోబర్‌లో

కలకత్తా, సెప్టెంబర్ 25 : సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అక్టోబర్ 26 న తూర్పు పాకిస్తాన్‌లో యాత్రకుగాను ఢాకాకు బయలుదేరుతారు.

ఆ సందర్భంలో తాయనతోకూడా వెళ్లిన బెంగాల్ శాసనసభ్యులు శ్రీయుతులు ఆనంద గోపాల్ ముఖర్జీ, షాం సుద్దీన్ అహ్మద్‌లు గూడా ఈ పర్యటనలో పాల్గొంటారు.

అమెరికానుంచి ఆహార ధాన్యాల సప్లయి సమస్య

కార్మికుల సమ్మె బెడదవల్ల రవాణాకు ఆటంకం ఏర్పడగల సూచన

న్యూయార్కు, సెప్టెం 26: అమెరికాలో రేవుకార్మికుల సమ్మె జెడదవల్ల భారత్‌కు అక్కడినుంచి వచ్చే ధాన్యపు సరఫరాలకు ఇబ్బంది వాటిల్లే లక్షణాలు ద్యోతకం అవుతున్నాయి.

ఈ కారణంచేత ఈ ఆహార ధాన్యాల సరఫరాకు సంబంధించి భారతదేశం బ్రిటన్ మొదలైన దేశాలను అభ్యర్థించవలసిన అవసరం కల్గవచ్చునని ఇప్పటి అభిజ్ఞులు భావిస్తున్నారు.

అమెరికా తూర్పుకోస్తానుంచి వస్తున్న వార్తలనుబట్టి, ఆ ప్రాంతపు అన్నిరేవులలోను కార్మికులు సమ్మెచేయగల బెడద అధికం అయినట్లు తెలియవస్తున్నది. దురదృష్టంకొద్దీ భారత్‌కు జరిగే ధాన్యపు రవాణా అంతా ఈ రేవులలోంచే జరుగుతుంది.

ఉద్యోగాలలో భద్రత, పనిముటాల స్వరూపం మొదలైన అంశాలపై తగుసౌకర్యాలు సంపాయించడానికి ఈ కార్మికులు సమ్మె చేస్తామని బెదిరిస్తున్నారు. గత జూన్‌నెలనుంచి ఈ సమన్వయను గురించి మంతనాలు జరుగుతున్నాయి. గాని, అది ఎటూ తేలడంలేదు. ప్రతిష్టంభన నిర్ఝడింది. అమెరికా ఉపకార్మికమంత్రి శ్రీ జేమ్స్ రేవాల్డ్స్‌మధ్యవర్తిత్వం గూడా విఫలమైపోయింది.

ఇప్పుడు ఈపరిస్థితిలో సమ్మె తప్పకపోవచ్చునని కొందరుఅంటున్నారు. అది ప్రారంభమైతే అందులో దాదాపు 60 వేలమంది రేవు కార్మికులు పాల్గొంటారు. న్యూయార్కు మొదలు న్యూ ఆర్లియన్స్‌రకు వున్న అన్ని రేవులలోను ఈ వచ్చేవారంలో ప్రారంభ కాగల సూచనలు కన్పిస్తున్నాయి. ఇది మొదలైతే, అమెరికా వాగ్దానంచేసిన ఆహారధాన్యాల రవాణాకు బట్వాడాకు తీరని ఆటంకం కల్గుతుంది. అది నిల్చిపోతాయి.

ఇదివరకు హూస్టన్‌లో రేవు కార్మికులు సమ్మెచేసినందువల్ల భారత్ ఇబ్బందులకు లోనై, ఇతరదేశాలను ఆహారధాన్యాలకోసం అర్థించవలసి వచ్చింది. (నాఫెన్)

ఆహారధాన్యాలలో సహకార మార్కెటింగ్

రాజ్యసభలో డే వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 : ప్రభుత్వ అవలంబించిన కొన్ని కొన్ని చర్యలమూలంగా 1964–65 లో ఆహారధాన్యాలలో సహకార మార్కెటింగ్ బాగా అభివృద్ధిచెందగల సానుకూలతవున్నదని శ్రీ ఎస్. కే. డే, వేడు రాజ్యసభలో తెలియజేశారు.

ఇప్పుడు చేసుకున్న కొన్ని నిర్ణయాలవల్ల, అమలు నిమిత్తం ఏర్పరచిన పథకాలవల్ల సహకారోద్యమంఅన్నిరంగాలలోను మెరుగుకలగడం అవకాశం వున్నదనికూడా ఆయన చెప్పారు.

వచ్చే 18 నెలలలోను ఈ నిర్ణయాలు అమలుజరగగలవని చెప్పారు.

ఐర్లెండులో రాష్ట్రపతి పర్యటన జయప్రదం

కాశ్మీర్ సమస్య తమకు బాగా అర్థమైనట్లు ఐరిష్ ప్రధాని లెమాస్ వెల్లడి

లండన్, సెప్టెంబర్ 26 : ఐర్లెండ్ పర్యటనానంతరం రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న లండన్ చేరుకున్నారు. ఐర్లెండ్ నాయకులు, ప్రజలపై రాష్ట్రపతి కల్గించినంతటి ప్రభావాన్ని ఇతర రాజ్యాధినేత లెవ్వరూ కల్గించలేకపోయారని ఉన్నతాధికారులు, దౌత్యవర్గాల ద్వారా తెలుస్తున్నది. రాష్ట్రపతి నేడు న్యూఢిల్లీకి బయల్దేరనున్నారు.

రాష్ట్రపతి నిరాడంబరత్వం, సన్నుత భారత్, శాంతి ఆదర్శాలను గూర్చి మనస్పూర్తుకు హత్తుకునే విధంగా చెప్పటం—ఆయనపై ఐర్లెండ్ అధ్యక్షుడికి, ప్రభుత్వానికి మిక్కుటమైన ఆదరాభిమానాలను కల్గించాయి. వారిపై చెరగని ముద్ర వేశాయి.

ఆయన పర్యటన ఎంత విజయవంతమైనది సమిష్టి ప్రకటనలో తెలుస్తున్నది. 1962 తదనంతర కాలంలో మొదటి సారిగా భారత్—పాక్ వివాదాలను, కాశ్మీరు సమస్యతోసహా ఉభయులు ముఖాముఖి సంప్రతింపులు జరిపి పరిష్కరించుకోవచ్చునని ఐర్లెండ్, భారత్ అంగీకరించారు.

ఐర్లెండ్ ప్రధాని శ్రీ సీన్‌లెమాస్ బుధవారంనాడు భారత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, కాశ్మీరులో స్వయం నిర్ణయాధికారం ఉండాలని ఐర్లెండ్ భద్రతా మండలిలో ఎటువంటి తీర్మానాన్ని ప్రతిపాదించలేదని చెప్పారు.

గత జూలైలో పాక్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ ఐర్లెండ్ పర్యటించినప్పుడు సమిష్టి ప్రకటనలో కాశ్మీరు సమస్యకు రెండు పేరాలు కేటాయింపబడినాయి. అందులో కాశ్మీర్ తగాదాలో స్వయం నిర్ణయాధికారసూత్రాన్ని అనుసరించాలంటూ భద్రతామండలిలో 1962 జూన్‌లో ఐర్లెండు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించటానికి పూనిక వహించినందుకు పాక్ అధ్యక్షుడు హర్షాన్ని వెలిబుచ్చారు.

శ్రీ రాధాకృష్ణన్‌తో చర్చలు జరిపిన అనంతరం ఐర్లెండు ప్రధాని శ్రీ లెమాస్ కాశ్మీరు సమస్యపై తమకు ఇదివరలోకన్నా ఇప్పుడు బాగా తెలిసిందని, అల్ప సంఖ్యాక వర్గానికి తనంతట తాను వోటువేసే దేశం నుండి విడిపోయే హక్కులేదని ఐర్లెండు భావిస్తున్నదని తెల్పారు.

డబ్లిన్‌నుండి శ్రీ రాధాకృష్ణన్ యాత్రా స్థలం 'కిలార్నీ' కి వెళ్ళారు. అక్కడ పౌరులు ఆయనకు మొన్నరాత్రి సన్మాన పత్రాన్ని సమర్పించారు. మేయరు శ్రీ టెడ్‌కెన్నెడీ రాష్ట్రపతిని ఆహ్వానించారు.

ఐర్లెండ్‌నుండి లండన్ బయల్దేరిరావటానికిముందు 21 శతఘ్నుల ప్రేల్చి రాష్ట్రపతికి వందన సమర్పణ కావించారు. ఐరిష్ రిపబ్లిక్ సైన్యాలు ప్రదర్శించిన గౌరవ విన్యాసాన్ని ఆయన తిలకించారు. విమానం బయల్దేరేముందు ఐర్లెండు అధ్యక్షుడు డి వాలెరా రాష్ట్రపతికి ఒక వందేశాన్ని పంపించారు. భారతదేశం ఔన్నత్యాన్ని ఐర్లెండు డా. రాధాకృష్ణన్‌లో దర్శించగల్గిందని తెలారు. ఐర్లెండ్‌కు విశ్రాంతి, స్వాతంత్ర్య పోరాటంలో ఐర్లెండుకు లండగా నిలచిన దేశం అయినభారత్‌ను అత్యున్నత స్థాయిలో చూడగల్గామని మహాత్మాగాంధి, శ్రీ నెహ్రూలు సూరణకు వచ్చారని అధ్యక్షుడు పేర్కొన్నారు. రాష్ట్రపతి రాక, ఆయన ప్రసంగాలు తా మందరికీ ఎంతో ఆనందాన్ని, జీవనను కల్గించాయని ఆయన తెలారు. రాష్ట్రపతి తమ సమాధానంలో ఐర్లెండు ప్రజలు, ప్రభుత్వం తనకు అందచేసిన ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలారు.

డీవాలెరాకు ఆహ్వానం

రాష్ట్రపతి ఐర్లెండు అధ్యక్షుడు డీవాలెరాను భారత్‌కు ఆహ్వానించారని నిన్న డబ్లిన్‌లో ప్రకటింపబడింది.

ఐర్లెండు ప్రధాని శ్రీ సీన్‌లెమాస్, ఐర్లెండ్ విదేశాంగమంత్రి శ్రీ ఫ్రాంక్ ఐకెన్‌లను కూడా ఆహ్వానించారు. ముగ్గురూ రాష్ట్రపతి ఆహ్వానాలను అంగీకరించారని తెలుపబడింది.

ఇటువంటి పర్యటనలో సామాన్యులుగా జరిగే మర్యాదలన్నిటికన్నా రాష్ట్రపతిని గాఢంగా కదిలించినది ఐరిష్ అధ్యక్షుడు డి వాలెరా చూపిన ఆదరాభిమానాలు. డి వాలెరాకు ఇటీవల శస్త్ర చికిత్స జరిగినందున ఆయన అధికార కార్యకలాపాల్లో పాల్గొనటంలేదు. కాని రాష్ట్రపతి అధికార కార్యక్రమంలో పాల్గొనటానికి వెళ్ళిన ప్రతి ఒక్కసారి ఆయన తాము స్వయంగా ద్వారంవరకు వచ్చి రాష్ట్రపతిని దిగబెట్టారనేవారు.

తుదియ చేశాల అధ్యక్షులు సాహిత్యం, సంగీతం, నేర్పాటులోసహా అనేక సమస్యాలన్నీ తాము కలుసుకున్న కొద్ది సేపట్లో సూటాడుకున్నారు.

డివాలెరా భారత్‌ను సందర్శించాలని కుతూహలపడుతున్నారట. సౌకర్యం సమకూర్చితే తుది నిర్ణయం తీసుకోబడుతుంది.

నాగవిద్రోహుల లూటీ

ఆహారపదార్థాలు ఆయుధాలు అపహరణ

పిల్కాంగ్, సెప్టెంబరు 26: క్రితం వారాంతంలో నాగవిద్రోహుల ముఠాలు అస్సాం తూర్పు సరిహద్దుదాటి కచార్ జిల్లాలో ప్రవేశించి నాలుగురోజులపాటు అనేక గ్రామాలు లూటీచేశారని, ఆయుధాలు, ఆహార పదార్థాలు దోచుకుపోయారని, అధికారిక్యా అందిన వార్తలవల్ల తెలుస్తోంది.

గ్రామస్థులు పంట పొలాలను కాపాడుకునేందుకు ఉంచుకున్న 16 తుపాకులను నాగవిద్రోహులు ఎత్తుకుపోయారట. ఈ దోపిడీలు 16 వ తేదీనుంచి నాలుగు రోజులపాటు సాగినదనీ, అనేక గ్రామాలు ఈ దోపిడీకి గురయ్యాయనీ పోలీసు ప్రధాన కార్యాలయానికి సమాచారం అందింది.

ది ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్
(స్థాపితము : 1923)
రిజిస్టర్డు ఆఫీసు : మచిలీపట్నం — సెంట్రల్ ఆఫీసు : హైదరాబాదు
మా బ్రాంచి
వేలంగిలో
(తూర్పు గోదావరి జిల్లా)
(ఇంతవరకు బ్యాంకువసతి లేని స్థలము)
డోర్ నెం. 3/106, పోస్టు ఆఫీసు రోడ్డునందు
7-10-64 తేదీ ఉదయం 9-15 గంటలకు
ప్రారంభించుచున్నామని తెలుపుటకు మిక్కిలి సంతసించుచున్నాము.
మీ సహకారమును హృదయపూర్వకముగా కోరుచున్నాము
కె. ఎస్. దత్ — చైర్మన్
టి. ఆర్. భగవత్ — జనరల్ మేనేజర్
SWASTIK

TCH & DAVAVIL-164
ప్రతీ గృహిణి ఎన్నిక మరియు ప్రతీవంటవారి సహచారి
రవి వనస్పతి మీకు భద్రతకోసం జాగ్రతగా డబ్బాలలో ఫేక్టరీయందు సీలు చేయబడినది.


రవి
వనస్పతి
తయారు చేయువారు:
రవి వెజటబుల్ ఆయిల్ ఇండస్ట్రీస్
దేవనగిరి

"రమ్మ స్వాగతమ్మిదె నీకు. మెల్లగా వీయవే గాలి. పుష్టినిచ్చేము మా భూములకు వచ్చగా నుంచవే గాలి."
సటరాజ సూపర్ ఫాస్ఫేటు మరియు యన్ పి కె కలగలుపు ఎరువులు
ఉపయోగించి మీ పొలాన్ని వచ్చగా ఉంచండి.
నటరాజ సూపర్ ఫాస్ఫేటు మీ భూమికి అతి త్వరగా సమంగా అవశ్యకమైన ఫాస్ఫేటు మూలవస్తువును సరఫరాచేసి అత్యధిక ఫలసాయాన్ని పొందిస్తుంది.
యన్ పి కె కలగలుపు ఎరువులు రక రకాల భూములకు, పంటలకు, మొక్కలకు అనుగుణ్యంగా ప్రత్యేక పాళ్ళలో లభిస్తాయి.
తయారుచేయువారు : ప్రిమియర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు : ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ బిల్డింగ్,
151, మౌంటు రోడ్డు, మద్రాసు-2
విక్రయస్థలము : కృష్ణ భవనము, కడలూరు యన్.టి.
ఫ్యాక్టరీ : కడలూరు ఓ.ఓ.



సెప్టెంబరు 21 వ తేదీన న్యూఢిల్లీలో భారత్, ఐక్య అరబ్‌రిపబ్లిక్‌లమధ్య వ్యాపార ఒప్పందంపై సంతకాలు జరిగాయి. భారతప్రభుత్వం తరపున వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్ షా, యు. ఏ. ఆర్. ప్రభుత్వం తరపున ఉపప్రధాని డాక్టర్ మొహిసిన్ కైరోలో సంతకాలు చేస్తూ ఉండగా తీసిన చిత్రం.

లైబీరియా నూనె నౌక 'ఏక్షన్' కు ప్రమాదం

బాయిలర్ బ్రద్దలైన ఫలితం

బొంబాయి, సెప్టెంబరు 26 : నేటి ఉదయం బొంబాయి నౌకాశ్రయంనుండి పర్షియన్ సింధుశాఖప్రాంతానికి బయల్దేరివెళ్ళిన లైబీరియా టైలావాహనౌక 'ఏక్షన్' కు బొంబాయికి దాదాపు 96 మైళ్లదూరంలో ప్రమాదం సంభవించింది. నౌకలోని బాయిలర్ బద్దలైంది. ఈ ప్రమాదంలో ఎవరూ మరణించలేదు.

ఈ నిర్ణయాలను నౌకాసిబ్బంది బొంబాయిలోని అధికారులకు రేడియో సందేశంద్వారా తెలియజేశారు. నౌక వెంటనే ఒక బోటు సహాయాన్ని కోరిందని బొంబాయిలోని నౌక ప్రతినిధులు తెల్పారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P.SriRamulu. Phone: Madras:22244 & 21747